కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రిక
కార్యాలయం నందు పని చేయుటకు
విలేఖరులు కావలెను.
సెల్: 9393949345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 307 విశాఖపట్నం, 26 సెప్టెంబరు 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

ఏయూకు ఇండియా ఎంప్లాయిబుల్ అవార్డు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయానికి మేకింగ్ ఇండియా ఎంప్లాయిబుల్ అవార్డ్ లభించిందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఇటీవల ముంబాయిలో జరిగిన కార్యక్రమంలో టీంలీస్ ఎడ్యుటెక్, డిజర్టిటీ సంస్థలు సంయుక్తంగా ఏయూలో ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్, ఎంటర్‌ప్యూనర్ షిప్‌లకు అవకాశాలు అధికంగా ఉన్నాయి, రానున్న దశేళ్ల కార్యలంలో గణనీయంగా అభివృద్ధి సాధించే అవకాశం ఉంది అనే అంశాలను పరిశీలించి ఏయూకు మేకింగ్ ఇండియా ఎంప్లాయిబుల్ అవార్డును ప్రధానం చేస్తున్నాయన్నారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ స్వయంగా ఈ అవార్డులను తీసుకున్నారన్నారు.

ఇండస్ట్రీ 4.0 టెక్నాలజీ ప్రొటోటైప్ లాబరేటరీ... ఏయూతో త్వరలో భారత భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రూ 4.5 కోట్ల వ్యయంతో ఇండస్ట్రీ టెక్నాలజీ ప్రొటోటైప్ లాబరేటరీని ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఇప్పటి వరకు ఇటువంటి లాబరేటరీ కేవలం పూనేలో మాత్రమే ఉండని, రానున్న నెల రోజుల కాలంలో ఏయూలో ఇది పూర్తిస్థాయిలో ఏర్పాటు అవుతుందన్నారు. పాఠశాల స్థాయి విద్యార్థుల నుంచి పరిశోధకుల వరకు దీనిని వినియోగించుకునే అవకాశం కల్పిస్తామన్నారు. ఇప్పటికే ఏయూ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇండస్ట్రీ 4.0 ని ఒక సబ్జెక్టుగా బోధించడం జరుగుతోందన్నారు. దీనిని గుర్తించి భారత భారీ పరిశ్రమల శాఖ ముందుకు వచ్చి నూతన ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తోందన్నారు.

(మిగతా 2లో)

పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలకు అనుగుణంగా మోడి పాలన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలకు అనుగుణంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి తొమ్మిదన్నర ఏండ్ల పరిపాలన సాగుతోందని కేంద్ర మత్స్య శాఖ మంత్రి పురుషోత్తంరూపాల పేర్కొన్నారు. నగరంలోని లాసన్స్ బే కాలని బీజేపీ కార్యాలయంలో సోమవారం జరిగిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ సిద్ధాంతం

(మిగతా 2లో)

నేడు ఉక్కు సహాయమంత్రి పర్యటన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కేంద్ర ఉక్కు మరియు గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే మంగళవారం ఉదయం హైదరాబాద్ నుండి విజయవాడ చేరుకుంటారు. 8.20 ని.లకు డివిజనల్ రైల్వే ఆఫీటోరియం చేరుకొని అక్కడ జరిగే రోజ్‌గార్ మేళాకు ముఖ్య అతిథిగా హాజరవుతారు. మధ్యాహ్నం 3 గంటలకు విజయవాడ నుండి బయల్దేరి 4.10 ని.లకు విశాఖపట్నం విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుండి నేరుగా స్టీల్‌ప్లాంట్ గెస్ట్‌హౌసుకు వెళతారు. అనంతరం ఉక్కు కర్మాగారాన్ని సందర్శించి అధికారులతో చర్చలు జరిపి రాత్రి అక్కడే బసచేస్తారు. బుధవారం ఉదయం 7.30 గంటలకు ఉక్కు గెస్ట్‌హౌస్ నుండి బయలుదేరి విమానాశ్రయానికి చేరుకొని ఢిల్లీ వెళ్లిపోతారు.

చంద్రబాబు పిటిషన్లపై విచారణ వాయిదా



స్కిల్ స్కామ్ కేసులో రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న చంద్రబాబు బెయిల్, కస్టడీ పిటిషన్లు రేపటికి వాయిదా పడ్డాయి. బెయిల్, కస్టడీ పిటిషన్లపై వాదనలు రేపు వింటామన్న విజయవాడ ఏసీబీ కోర్టు విచారణను మంగళవారంకు వాయిదా వేసింది. రెండు పిటిషన్లపై ఒకేసారి తీర్పు ఇస్తామని న్యాయమూర్తి తెలిపారని సీనియర్ న్యాయవాది సుంకర కృష్ణమూర్తి, ఏపీ సీఐడీ తరపు న్యాయవాది వివేకానంద వెల్లడించారు. అంతకు ముందు చంద్రబాబు సుప్రీంకోర్టులో దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను ఆయన తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా మెన్షన్ చేసి అత్యవసరంగా విచారించాలని కోరారు. ఇది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యవహారమని.. అక్కడ ప్రతిపక్షాలను అణచివేస్తున్నారని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ వద్ద లూథ్రా ప్రస్తావించారు. ఎన్ని రోజుల నుంచి కస్టడీలో ఉన్నారని సీజేఐ అడగగా ఈనెల 8న అరెస్ట్ చేశారని లూథ్రా తెలిపారు. దీంతో రేపు మెన్షన్ లిస్ట్ ద్వారా రావాలని లూథ్రాకు సీజేఐ సూచించారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ చంద్రబాబు సుప్రీంను ఆశ్రయించారు.

మరోవైపు చంద్రబాబుతో ఆయన భువనేశ్వరి, కోడలు బ్రహ్మణి, ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు రాజమండ్రి

(మిగతా 2లో)

ఏడు కోట్ల యాభై లక్షలతో బొజ్జన్న కొండ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రసిద్ధ బౌద్ధారామం బొజ్జన్న కొండను ప్రముఖ బౌద్ధ క్షేత్రంగా, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ఎంపీ బీవీ సత్యవతి నడుం బిగించడం గొప్ప విషయమని ఉత్తరాంధ్ర జిల్లాల వైసీపీ కన్వీనర్ వైవీ సుబ్బారెడ్డి కొనియాడారు. బొజ్జన్న కొండ వద్ద నిర్వహించనున్న పలు అభివృద్ధి పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ రూ.7.3కోట్లతో ఇక్కడ అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు తెలిపారు. మంత్రి అమర్ నాథ్ మాట్లాడుతూ నెలల తరబడి ఓర్చి పురావస్తు శాఖ నుంచి అనుమతులు తీసుకొచ్చి రూ.2.5 కోట్లతో జ్ఞాన మందిరం, చారిత్రక సౌకర్యాల కల్పన, రూ. 5 కోట్ల ఖర్చుతో ఈ ప్రాంత ప్రసిద్ధిని తెలియజేసేలా లేజర్ షో ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. దేశంలోని బౌద్ధ క్షేత్రాల గొప్పతనాన్ని చాటి చెప్పేలా డాక్యుమెంటరీ విజువల్ రూపొందిస్తామన్నారు. టీటీడీ కల్యాణ మండపం..విశాఖకు దీటుగా అనకాపల్లిలో టీటీడీ సహకారంతో రూ.3 కోట్లతో టీటీడీ కల్యాణ మండపానికి నిధులు తెచ్చామని, ఎంపీల కృషితో కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు పదికరాల స్థల కేటాయింపునకు కేబినెట్లో అనుమతులు కోరిన ఘనత సత్యవతి దేనని అమర్ స్పష్టం చేశారు. అనకాపల్లి కేంద్రంగా ప్రసిద్ధ నూకాంబిక ఆలయంతో పాటు పర్యాటకంగానూ ఈ జిల్లాను అభివృద్ధి చేస్తామన్నారు. ఎంపీ సత్యవతి మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధి కోసం సీఎం జగన్ తో పాటు బౌద్ధ సంఘాలు, బౌద్ధ భిక్షువులు, దేశ విదేశాల నుంచి వచ్చే పర్యాటకులతో అనేకమార్లు

(మిగతా 2లో)

సాగర గర్భ విశేషాల ఆధునిక వేదిక మెరైన్ మ్యూజియం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రకృతి సిద్ధమైన అందాలకు నెలవైన విశాఖ, సముద్ర సంబంధిత విజ్ఞానానికి ఆవాసం అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తూర్పు తీరంలో అత్యంత కీలకమైన సిటీ, తూర్పు తీర నౌకాదళ ప్రధాన కేంద్రం కావడంతో సముద్ర విజ్ఞాన శాస్త్రం, సముద్రంలో లభించే మత్స్య శాస్త్ర పరిశోధనలు, నేవికి సంబంధించిన అనేక ప్రయోగాలు, పరిశోధనలు జరుగుతూ ఉండడం, వాటికి అనుబంధంగా మ్యూజియంలు ఏర్పాటు కావడం, విశాఖకు వచ్చే పర్యాటకులకు ఆ మ్యూజియంలను సందర్శించడం ద్వారా సముద్ర తీరంలో జరుగుతున్న అత్యద్భుత ఆవిష్కరణలు, అద్భుతాలను తెలుసుకునే అవకాశం కలుగుతుంది.

అందుకే విశాఖలో ఇప్పటికే విజ్ఞాన్ని అందిస్తున్న సబ్ మెరైన్ మ్యూజియం, నేవల్ మ్యూజియం, సీ హరియర్ మ్యూజియం లతో పాటు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషనో గ్రఫీ, సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ నాటికల్ అండ్ ఇంజినీరింగ్, సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ అండ్ ట్రైనింగ్ లాంటి సంస్థలు ఎన్నో ఉన్నాయి. వీటి ద్వారా నిరంతరం ఇక్కడ పరిశోధన, అభివృద్ధి జరుగుతూనే ఉంటుంది. తాజాగా నిర్మించిన మెరైన్ మ్యూజియం మరింత ఆకట్టుకుంటోంది.

ఫిషింగ్ హార్బర్ సమీపంలో : విశాఖలోని ఫిషింగ్ హార్బర్ సమీపంలో ఉన్న ఇండియన్ ఫిషరీస్ రీసెర్చ్ సంస్థలో అత్యాధునికంగా నిర్మించిన మెరైన్ మ్యూజియంను సోమవారం కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల ప్రారంభించారు. సువిశాల బంగాళాఖాతంలో లభ్యమయ్యే పలు రకాల మత్స్య సంపదను ఈ మెరైన్ మ్యూజియంలో ప్రదర్శనకు

(మిగతా 2లో)

పెదవాల్తేరులో రోటరీ డయోగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పేదల కోసం రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖ పోర్ట్ సిటీ శాఖ మరో మంచి ప్రయత్నం చేసింది. రోటరీ బ్లడ్ సెంటర్‌ను విజయవంతంగా నిర్వహిస్తూ సమాజ సేవ చేస్తున్న ఈ సంస్థ తాజాగా పెదవాల్తేరులోని విశాఖ నేత్ర ఆస్పత్రి ఎదురుగా 'రోటరీ డయాగ్నోస్టిక్ సెంటర్'ను సోమవారం ప్రారంభించింది. అత్యాధునిక, అధునాతన వైద్య పరికరాలతో నిత్యం ఉదయం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ సెంటర్ అందుబాట్లో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. పేదల కోసం అతి తక్కువ ధరలకే వైద్య సేవలందిస్తామన్నారు. ఈ సందర్భంగా రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ రొబేరియన్ ఆర్‌పీ సుబ్బారావు (దత్తా) మాట్లాడుతూ ఈ డయాగ్నస్టిక్ సెంటర్‌కు సోలార్ పవర్ సిస్టమ్ అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రయోగశాలను అందజేస్తామని, సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన స్థలాన్ని గాయత్రి విద్యా పరిషత్ కార్యదర్శి డాక్టర్ పి.సోమరాజు ఉచితంగా ఇచ్చారన్నారు. చారిటబుల్ ట్రస్టును కూడా రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ ట్రస్ట్ చైర్మన్ పీడీజీఆర్టీఎన్ విశ్వనాథ్ ప్రారంభించారు. ఈ ప్రాజెక్టును క్లబ్ అధ్యక్షుడు రొబేరియన్ ఆర్.రామకృష్ణారావు, సెక్రటరీ ఎన్ఎస్ఎన్ రాజు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారని, సభ్యులు కూడా సహకరించారన్నారు. జీపీపీ వైద్య కళాశాల ప్రొఫెసర్లు కూడా ఇందులో భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నగరంలోని పలు క్లబ్‌లకు చెందిన సభ్యులు పాల్గొన్నారు.

సోలార్ విరాళం

డయాగ్నస్టిక్ సెంటర్ మరియు అర్బన్ హెల్త్ సెంటర్ల కొరకు ఐదు కిలోవాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు రోటరీ గవర్నర్ సుముఖత వ్యక్తం చేయగా అందులో ఒక కిలో వాట్ పరికరాలను తాను విరాళంగా ఇస్తానని రే పవర్ సొల్యూషన్స్ అధినేత పశుమర్తి నాగరాజు ప్రకటించారు. సోలార్ రంగంలో నగరంలోనే ప్రథమ స్థానంలో ఉన్న రేపవర్ సంస్థకు ఈ పనిని అప్పగిస్తున్నట్లు గవర్నర్ సుబ్బారావు తెలిపారు.

పునరుద్ధరణ పనులు వార్‌ఫుటింగ్‌లో ఉన్నాయి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వాల్తేరు డివిజన్‌లోని కెకెలైన్‌లోని మనబర్-జరాతి స్టేషన్ల మధ్య కొండచరియలు విరిగిపడిన ప్రదేశంలో పునరుద్ధరణ పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. పలు రైళ్లు రాకపోకలు దెబ్బతిన్నాయి. డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ నేతృత్వంలోని వాల్తేరు డివిజన్ నుండి సీనియర్ అధికారుల బృందం సంఘటనా స్థలానికి చేరుకుంది మరియు పునరుద్ధరణ పనులను వేగవంతం చేయడానికి భారీ డ్యూటీ యంత్రాలు మరియు సామగ్రిని మరియు కార్మికులను పెద్ద సంఖ్యలో మోహరించింది. వాతావరణం ప్రతికూలంగా ఉన్నప్పటికీ, పునరుద్ధరణ పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు, ఈ లైన్‌లోని పలు రైళ్లను స్వల్పంగా ముగించారు. అయితే దిగువ వివరించిన విధంగా అనేక రైళ్లు షార్ట్ టర్మినేట్ చేయబడ్డాయి.

1. 25.09.2023న రూర్కెలా నుండి బయలుదేరే రూర్కెలా-జగ్దల్‌పూర్ ఎక్స్‌ప్రెస్ నెం.18107 రైలు కోరాపుట్‌లో షార్ట్ టర్మినేట్ చేయబడుతుంది మరియు 26.09.2023న కోరాపుట్ నుండి రూర్కెలాకు 18108గా బయలుదేరుతుంది, అందువల్ల కోరాపుట్ - జగదల్‌పూర్ మధ్య 22.309 న సర్వీసు ఉండదు.

2. 25.09.2023న భువనేశ్వర్‌లో బయలుదేరే రైలు నెం. 18447 భువనేశ్వర్-జగ్దల్‌పూర్ హిరాఖండ్ ఎక్స్‌ప్రెస్ కోరాపుట్‌లో షార్ట్ టర్మినేట్ చేయబడి 26.09.2023న కోరాపుట్ నుండి భువనేశ్వర్‌కు బయలుదేరుతుంది. అందువల్ల 26.09.2023న కోరాపుట్ - జగదల్‌పూర్ మధ్య సర్వీసు లేదు.

3. 25.09.2023న విశాఖపట్నం నుండి బయలుదేరే రైలు నం. 18514 విశాఖపట్నం-కిరండుల్ నైట్ ఎక్స్‌ప్రెస్ కోరాపుట్‌లో షార్ట్ టర్మినేట్ చేయబడి 26.09.2023న కోరాపుట్ నుండి 18513గా విశాఖపట్నంకు తిరిగి వస్తుంది. అందువల్ల 26.10.2023న కోరాపుట్ - జగదల్‌పూర్ మధ్య సర్వీసు లేదు.

4. 26.09.2023న విశాఖపట్నం నుండి బయలుదేరే రైలు నం. 08551 విశాఖపట్నం-కిరండుల్ ప్యాసింజర్ అరకులో షార్ట్ టర్మినేట్ చేయబడి, 26.09.2023న అరకు నుండి విశాఖపట్నంకు 08552గా తిరిగి వస్తుంది.

5. 25.09.2023న హౌరాలో బయలుదేరే రైలు నెం. 18005 హౌరా-జగ్దల్‌పూర్ సామలేశ్వరి ఎక్స్‌ప్రెస్ షార్ట్ టర్మినేటగా టిటిలాగఢ్‌గా మారుతుంది మరియు 26.09.2023న టిట్లాగఢ్ నుండి 18006గా హౌరాకు తిరిగి వస్తుంది.

బంగాళాఖాతంలో మళ్లీ అల్పపీడనం

వెనక్కి వస్తున్న నైరుతి రుతుపవనాలు

మళ్లీ రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు తప్పవా.. అన్న పరిస్థితి కనిపిస్తోంది. ఎందుకంటే.. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడేందుకు అనుకూల అవకాశాలు ఉన్నాయి. ఈనెల 29నాటికి అండమాన్ పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం ఏర్పడబోతోంది. ఆ తరువాత 24 గంటల్లోనే బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఆవర్తన ప్రభావంతో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో రేపటికి అల్పపీడనం ఏర్పడుతుందని ప్రకటించింది భారత వాతావరణం శాఖ. దీనికి తోడు ప్రస్తుతం.. ఒడిస్సా ఛత్తీస్గఢ్ మీదుగా తెలంగాణ వరకు అల్పపీడన ద్రోణి కొనసాగుతుంది. ద్రోణి ప్రభావంతో మూడు రోజులపాటు కోస్తాలో రాయలసీమలో తేలిక పాటి వర్షాలు కురుస్తాయి. అక్కడక్కడ ఉరుములు మెరుపులతో కూడిన జల్లులు పడతాయని ఐఎండి ప్రకటించింది. రాయలసీమ లోను చెదురుమదురు వర్షాలు కురుస్తాయి. తెలంగాణలో అదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉంది. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ సూచిస్తోంది.

నైరుతి రుతుపవనాలు తిరోగమనం..

నైరుతి రుతుపవనాలు తిరోగమన ప్రక్రియ మొదలైనట్లే..! ఎందుకంటే అందుకు అనుకూల వాతావరణ పరిస్థితులు ఉన్నట్టు భారత వాతావరణ శాఖ ప్రకటించింది. దేశంలోనే వాయువ్య ప్రాంతంలో యాంటీ సైక్లోన్ పరిస్థితులు ఉండడం, రాజస్థాన్లో పొడి వాతావరణం.. రుతుపవనాల తిరోగమనానికి సూచిస్తున్నాయి. పశ్చిమ రాజస్థాన్ ప్రాంతం నుంచి తిరోగమన మొదలవుతుంది. సోమవారం నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమై.. అక్టోబర్ 15వ తేదీ కల్లా దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు నిష్క్రమిస్తాయని ఐఎండి అంచనా వేస్తుంది.

వారం ఆలస్యంగా.. వర్షాలకు ఛాన్స్..

నైరుతి రుతుపవనంలో తిరోగమన ప్రక్రియ.. వారం పాటు ఆలస్యంగా ప్రారంభమైనట్టు ఐఎండి అంచనా వేసింది. వాస్తవానికి సెప్టెంబర్ 17 నాటికి రాజస్థాన్ నుంచి ఈ ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉంది. అయితే రుతుపవంలో ప్రవేశం కూడా ఈ ఏడాది ఆలస్యంగానే జరిగింది. వర్షాలు కూడా అంత ఆశించినంత స్థాయిలో ఏపీలో నమోదు కాలేదు. తుఫాన్లు వాయుగుండాలు కూడా బంగాళాఖాతంలో ఏర్పడలేదు. ఇక నైరుతి రుతుపవనాలు తిరోగమనం లో వర్షాలు కురిసే అస్కారం ఉండని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ తిరోగమనలో వర్షాలు పుష్కలంగా పడితే ఇప్పటి వరకు ఏపీ లో ఉన్న లోటు సాధారణ స్థితికి చేరుకునే అవకాశం ఉంది.

మంగళవారం 26-09-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
భాద్రపద మాసం

తిథి : శు. ద్వాదశి ఉ. 11.12

నక్షత్రం : శ్రవణం ఉ. 07.41

వర్జ్యం : ప. 11.25 ల 12.55

ప్రధానిచే నూతన నియామక పత్రాలు

విజయవాడ, (పీఐబీ): ఉద్యోగాల లోకి క్రొత్త గా నియామకం అయిన వారికి సంబంధించిన సుమారు 51,000 నియామక లేఖల ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2023 సెప్టెంబరు 26 వ తేదీ నాడు ఉదయం పూట పదిన్నర గంటలకు వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యం ద్వారా పంపిణీ చేయనున్నారు. నూతనం గా నియామకం జరిగిన వారిని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తారు కూడాను.

దేశవ్యాప్తం గా 46 ప్రాంతాల లో రోజ్ గార్ మేళా ను నిర్వహించడం జరుగుతుంది. కేంద్రప్రభుత్వ విభాగాల తో పాటు గా రోజ్ గార్ మేళా కు సమర్థన ను అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు/ కేంద్ర పాలిత ప్రాంతాల లో నియామకాలు చోటు చేసుకొనున్నాయి. దేశ వ్యాప్తం గా ఎంపిక అయిన, క్రొత్త గా నియామకం జరిగినటువంటి వారు వివిధ మంత్రిత్వ శాఖలు/ విభాగాల లో చేరనున్నారు. వారు చేరే కార్యాలయాలలో తపాలా విభాగం, ఇండియన్ ఆడిట్, అకౌంట్స్ విభాగం, అణు శక్తి విభాగం, రెవిన్యూ విభాగం, ఉన్నత విద్య విభాగం, రక్షణ మంత్రిత్వ శాఖ, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం విభాగం, తదితర కార్యాలయాలు ఉన్నాయి.

ఉద్యోగాల కల్పన కు అత్యున్నత ప్రాధాన్యాన్ని ఇచ్చే విషయం లో ప్రధాన మంత్రి వచన బద్ధత ను నెరవేర్చే దిశ లో రోజ్ గార్ మేళా ఒక అడుగు గా ఉంది. రోజ్ గార్ మేళా ఉద్యోగాల కల్పన ను పెంపొందింప జేయడం లో ఒక ఉత్ప్రేరకం వలె పనిచేయగలదన్న భావన ఉంది. అంతేకాక యువతీ యువకుల సశక్తీకరణ తో పాటు గా దేశాభివృద్ధి లో పాలుపంచుకోవడం లో సార్థక కాగల అవకాశాల ను కూడా ఈ రోజ్ గార్ మేళా వారికి అందిస్తుందన్న భావన సైతం ఉంది.

క్రొత్త గా ఉద్యోగాల లో నియామకం జరిగిన వారు 'కర్మయోగి ప్రారంభ్' ద్వారా వారంతట వారు గా శిక్షణ ను పొందే అవకాశాన్ని కూడాను దక్కించుకోనున్నారు. 'కర్మయోగి ప్రారంభ్' అనేది ఐజిటి కర్మయోగి పోర్టల్ కు చెందిన ఒక ఆన్ లైన్ మాడ్యూల్. ఈ పోర్టల్ లో 680 కి పైగా ఇ-లర్నింగ్ పాఠ్యక్రమాల ను 'ఎక్కడయినా ఏ డివైస్ నుండి అయినా' నేర్చుకొనే ఫార్మేట్ లో అందుబాటు లో కి తీసుకు రావడమైంది.

ప్రపంచం యువత ఆలోచనలకోసం అన్వేషిస్తోంది

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రపంచమంతా యువత నుంచి వచ్చే నవ్య ఆలోచనలకోసం అన్వేషిస్తోందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన హ్యాకథాన్ 2023 ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ భవిష్యత్ సమస్యలకు యువతే పరిష్కారాలను చూపాలని సూచించారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా హ్యాకథాన్‌లకు ప్రోత్సాహం లభిస్తోందన్నారు. నేడు కోడింగ్‌లో విధానంలో యంత్రాల ప్రభావం పెరిగిపోతోందన్నారు. నేడు 40 శాతానికిపైగా కోడింగ్‌ని యంత్రాలు చేయడం జరుగుతోందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులలో ప్రోగ్రామింగ్ నైపుణ్యాలను పెంపొందించే సమయంలో నూతన విధానాలతో పనిచేయాలని సూచించారు.

విద్యార్థులకు ఉపయుక్తంగా ఏయూలో నూతనంగా 'ఏయూ కోడియం'ని ప్రారంభిస్తామని వేదికపైనుంచి ప్రకటించారు. హ్యాకథాన్‌లో పాల్గొనే విద్యార్థులకు మార్గదర్శనం అందించే విధంగా ఇది పనిచేస్తుందన్నారు. దీనిలో వర్చువల్ ఆచార్యులను సమన్వయకర్తగా నియమిస్తామని, అదే విధంగా పరిశ్రమల నిపుణులు సలహాదారులుగా ఉంటూ మార్గనిర్దేశం చేస్తారన్నారు. దీనిని పూర్తిస్థాయిలో విద్యార్థులే నిర్వహిస్తారని ప్రకటించారు.

ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ వైవిధ్య ఆలోచనలతో పనిచేయడానికి ఇటువంటి కార్యక్రమాలు వేదికగా నిలుస్తాయన్నారు. సృజనాత్మకంగా పనిచేస్తూ ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలను అణ్వేషించాలన్నారు. పాటిలో పాల్గొంటున్న 36 టీంలు, కేంద్ర ప్రభుత్వం అందించిన సమస్యలకు పరిష్కారాలు చూపాలన్నారు.కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఆచార్య కె.వెంకట రావు, ఐటి విభాగాధిపతి ఆచార్య కె.నాగేశ్వర రావు, ఆచార్య కె.రాంజి, డాక్టర్ శ్రీనివాస రావు తదితరులు ప్రసంగించారు.

గర్భిణీలు, యుక్త వయస్సు బాలికల్లో రక్తహీనత నివారించాలి

విజయనగరం: జిల్లాలోని గర్భిణీలు, యుక్త వయస్సు బాలికల్లో రక్తహీనత నివారించే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్ నాగలక్ష్మి ఎం.పి.డి.ఓ.లను ఆదేశించారు. రక్తహీనత అధికంగా ఉన్న జిల్లాల్లో మన జిల్లా కూడా వుందని దీనిని తగ్గించేందుకు ప్రతి వారం అంగన్ వాడి కేంద్రాలను, పాఠశాలలు కళాశాలలు తనిఖీచేసి పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల స్థాయి అధికారులతో సోమవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలపై సమీక్షించారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో మలేరియా, డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయని, నీటి నిల్వలు లేకుండా చూడాలని, డ్రై డే పాటించాలని మునిసిపల్ కమిషనర్ లు, ఎం.పి.డి.ఓ.లను ఆదేశించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం వినతులు పరిష్కరించే నిమిత్తం మండల స్థాయి అధికారులతో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందనీ ఈ కమిటీ లు తరచూ సమావేశమై సమస్యయంతో సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు

మూడు నెలల్లో 90 వేల భారత విద్యార్థులకు అమెరికన్ వీసాలు

ఈ ఏడాది భారత విద్యార్థులకు రికార్డు స్థాయిలో అమెరికన్ వీసాలు మంజూరయ్యాయి. ఈ వేసవిలో 90,000 భారత విద్యార్థులకు వీసాలు జారీ చేసినట్టు భారత్ లోని అమెరికన్ ఎంబసీ ప్రకటించింది. జూన్, జులై, ఆగస్ట్ నెలల్లో వీటిని మంజూరు చేసినట్టు తెలిపింది. భారత్-అమెరికా మధ్య విద్యా సంబంధాల్లో దీన్నొక మైలురాయిగా అభివర్ణించింది.

"ఈ వేసవిలో ప్రపంచ వ్యాప్తంగా అమెరికా జారీ చేసిన విద్యార్థి వీసాల్లో ఒకటి భారత్ నుంచే ఉంది. తమ ఉన్నత విద్య కోసం అమెరికాను ఎంపిక చేసుకున్న విద్యార్థులు అందరికీ అంతా మంచే జరగాలి. అర్హులైన దరఖాస్తుదారులు అందరూ తమ కోర్సుల్లో సకాలంలో చేరి ఉంటారు" అని అమెరికన్ ఎంబసీ ట్విట్టర్ లో పోస్ట్ పెట్టింది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో అమెరికాలోని విద్యా సంస్థల్లో సుమారు 2 లక్షలకు పైగా భారత విద్యార్థులు కోర్సులు చేస్తున్నారు. అమెరికాలోని మొత్తం అంతర్జాతీయ విద్యార్థుల్లో భారత విద్యార్థులు 20 శాతంగా ఉన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

ఏయూకు ఇండియా ఎంప్లాయిబుల్ అవార్డు

ప్రవేశాల పుల్.... ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పీజీ ప్రవేశాలలో పూర్తిస్థాయిలో ప్రవేశాలు జరుగుతున్నాయన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో పీజీ కోర్సుల ప్రవేశాలను పరిశీలిస్తే ఏయూ ప్రథమ స్థానంలో నిలుస్తోందన్నారు. దీనికి ప్రధాన కారణం మెరుగైన బోధన, ఉపాధి అవకాశాల కల్పన చేయడం కారణమన్నారు. అర్ట్స్, సైన్స్ కోర్సుల విద్యార్థులకు సైతం ఉద్యోగాలు కల్పన చేయడం జరిగిందన్నారు.

ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల.... ఆంధ్రవిశ్వవిద్యాలయంలో దాదాపు మూడు దశాబ్దాల తరువాత పూర్తిస్థాయిలో బోధన ఉద్యోగాల భర్తీ జరుగుతోందన్నారు. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ త్వరలో విడుదల చేస్తున్నామన్నారు. పూర్తిస్థాయిలో ప్రతిభను ప్రోత్సహిస్తూ పారదర్శకంగా నియామక ప్రక్రియను పూర్తిచేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి, గౌరవ గవర్నర్ అబ్దుల్ నజీర్‌లు ఉన్నత విద్య, విశ్వవిద్యాలయాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తిచేయుంచి ఆచార్యుల ఖాళీల భర్తీకి మార్గం సుగమం చేసారన్నారు.

స్నాతకోత్సవం విజయవంతం అయ్యింది.... సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ సంయుక్త స్నాతకోత్సవాన్ని పూర్తిస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. త్వరలో మిగిలిన రెండు స్నాతకోత్సవాల నిర్వహణకు సైతం నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. గవర్నర్ నుంచి అనుమతి తీసుకుని డిసెంబర్ మాసంలో మిగిలిన రెండు స్నాతకోత్సవాల నిర్వహణ జరుపుతామన్నారు. ఇకపై ప్రతీ సంవత్సరం జూలై మాసంలో నిర్ణీత తేదీలో స్నాతకోత్సవం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. స్నాతకోత్సవాన్ని తొలిసారిగా పూర్తిస్థాయిలో ప్రత్యక్ష ప్రసారం చేసామని, దీనికి మంచి స్పందన లభించిందన్నారు. కేవలం రెండు వారాల సమయంలోనే స్నాతకోత్సవాన్ని అధునాతన సాంకేతికత సహాయంతో పూర్తిస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించామన్నారు.

స్నాతకోత్సవంలో మీడియా ఎంతో చక్కగా ఎప్పటికప్పుడు అవసరమైన సమాచారాన్ని అందించిన విధానం అభినందనీయమన్నారు. స్నాతకోత్సవం విజయవంతం చేయడంలో మీడియా ప్రతినిధుల సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.శ్రీనివాస రావు, జి.శశిభూషణ రావు, వై.రాజేంద్ర ప్రసాద్, వి.విజయ లక్ష్మి, టి.శోభక్రీ, ఎస్.కె భక్తి, కె.విశ్వేశ్వర రావు, ఏ.నరసింహా రావు, అకడమిక్ డీన్ ఆచార్య ఎస్.కిషోర్ బాబు, మీడియా రిలేషన్స్ డైరెక్టర్ ఆచార్య చల్లా రామకృష్ణ డీన్‌లు, విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

సీఎండీకి ఏపీ డయాలా ఉపాధ్యాయ అశోసియేషన్ అభినందనగా మోది పాలన

ఏకాత్మ మానవ వాద దర్శనం లక్ష్యంగా మోది పరిపాలిస్తున్నారని కొనియాడారు. ఈ విధానం తీసుకు వచ్చినా చిట్ట చివర నున్న పౌరుని వరకు చేరాలనే సంకల్పంతో పనిచేస్తున్నారన్నారు. గుజరాత్ ఎన్నికల ఎజెండాలో 108 అంబులెన్స్ ను మొదటిసారిగా గుజరాత్ లోనే అమలు చేశారన్నారు నర్మదా యోజన కింద 9 కోట్ల మందికి తాగునీటిని అందించారన్నారు.

ప్రధాని అయిన తర్వాత తమ సేవలను మరింత విస్తృతంగా అమలు చేస్తున్నారన్నారు 50 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ కార్డులు జారీ చేశారన్నారు 84 లక్షల ఆరోగ్య కేంద్రాలు జనరిక్ మందుల దుకాణాలను ఏర్పాటు చేశారన్నారు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మెరుగుపరచడానికి పిరివిగా నిధులు ఇస్తున్నారన్నారు. పొరుగు దేశాల్లో బందీలుగా వున్న 500 మంది మత్స్య కారులను విడిపించి దేశానికి తీసుకు వచ్చారన్నారు. వారిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు 20 మంది ఉన్నారన్నారు. దేశంలో మూడో మత్స్య విశ్వవిద్యాలయాన్ని విశాఖ నగరంలో ఏర్పాటు చేస్తున్నా మన్నారు. మత్స్యకారులకు క్రెడిట్ కార్డులు మంజూరు చేసిన ఘనత తమదన్నారు. ఈ సమావేశంలో రాజ్య సభ సభ్యుడు జి.వి.ఎల్.నరసింహారావు, విశాఖ పుత్తర నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, నగర బీజేపీ అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర, కాశీవిశ్వనాథ రాజు తదితరులు హాజరయ్యారు.

చంద్రబాబు పిటిషన్లపై విచారణ వాయిదా

సెంట్రల్ జైలులో ములాఖాత్ అయ్యారు. సీఐడీ విచారణ నేపథ్యంలో గతవారం ఒక ములాఖాత్ నిరాకరించిన. చంద్రబాబు ఏ తప్పూ చేయలేదని, ప్రజల కోసమే పనిచేశారని భువనేశ్వరి అన్నారు. ఇవాళ జగ్గంపేటలో 'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే జోతుల నెహ్రూ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో ఆమె పాల్గొన్నారు. చంద్రబాబును రెచ్చగొడుతున్నారని, ఆయన సింహంలా గర్జిస్తు బయటకు వస్తారని అన్నారు. ప్రజలే దేవుళ్లనని తన తండ్రి చెప్పిన మాటలను తాము ఏనాడు మర్చిపోలేదని భువనేశ్వరి తెలిపారు. తమకున్న దాంతో తాము సంతృప్తి చెందుతున్నామని అన్నారు. ఎన్టీఆర్ పేరుతో ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయాన్ని భువనేశ్వరి ప్రస్తావించారు.

బాబును 2 రోజులు విచారించిన సీఐడీ

ఇక స్కిల్ స్కామ్‌లో రెండు రోజుల పాటు చంద్రబాబును పదిన్నర గంటలు విచారించింది సీఐడీ. 30 అంశాలకు సంబంధించి 120కి పైగా ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. విచారణ సందర్భంగా ప్రతి గంటకు 5 నిమిషాల బ్రేక్ ఇచ్చారు. ఒంటి గంట నుంచి 2 గంటల వరకు లంచ్ బ్రేక్ ఇచ్చారు. మొదటి రోజు 30 శాతమే విచారణ జరిగిందని చెబుతున్నారు. మొదటి రోజు విచారణలో చంద్రబాబు ఎదురు ప్రశ్నలు వేశారని సమాచారం. పూర్తి స్థాయిలో తెలుసుకునే విచారించాలని చంద్రబాబు కామెంట్ చేసినట్లు చెబుతున్నారు. ఇక 2వ రోజు కూడా బాబును కీలక ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. ఈ కుంభకోణానికి సంబంధించి అన్ని కోణాల్లో చంద్రబాబును సీఐడీ ప్రశ్నించింది. ఆధారాలు, డాక్యుమెంట్స్ ముందు పెట్టి విచారణ జరిపారు. చాలా ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం దాటవేశారని సమాచారం.

ఏడు కోట్ల యాభై లక్షలతో భొజ్జన్న కొండ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చర్చించామన్నారు. అమర్ సహాయంతో అనుమతులు తెచ్చేందుకు కృషి జరిగిందని, ఇంకా ఇక్కడ ఇరువైపులా రోడ్డుతో పాటు శిలాతోరణం కోసం కూడా స్థలాన్ని కేటాయించారన్నారు.. ఇన్నర్లాండ్ వాటర్ వేస్ అథారిటీ ఏపీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ వైసీపీ జిల్లా అధ్యక్షుడు, అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్, దాడి రత్నాకర్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధి కోసం సీఎం జగన్ దృష్టి సారించారని, దసరా నుంచి విశాఖలో పరిపాలన కూడా అందులో భాగమేనన్నారు.ఈ ప్రాంత అభివృద్ధి వైపీ సుబ్బారెడ్డి చేతుల మీదుగా జరుగుతుందరం ఆనంద దాయకమన్నారు. కార్యక్రమంలో అనకాపల్లి, కశింకోట ఎంపీపీ గొర్లి సూరిబాబు, కలగా లక్ష్మి గున్నయ్యనాయుడు, వైసీపీ పట్టణాధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, డాక్టర్ కె. విష్ణుమూర్తి, డాక్టర్ కె. యశ్వంత్, మళ్ల బుల్లిబాబు, పార్టీ మండలాధ్యక్షుడు పెద్ది శెట్టి గోవింద, గొల్లవిల్లి క్రిస, డాక్టర్ జి.రామమూర్తి, జాజుల రమేష్, సర్పంచ్ పసుపులేటి లక్ష్మి రామకృష్ణ, నూకాంబిక ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, సత్యనారాయణ స్వామి, వేంకటేశ్వర స్వామి ఆలయాల చైర్మన్లు కేవం. నాయుడు, సకల గోవింద, జిల్లా విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సభ్యులు రేటాక మధుబాబు, దేవస్థానాల డైరెక్టర్లు, వైసీపీ మండల, పట్టణ, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సాగర గర్భ విశేషాల ఆధునిక వేదిక మెరైన్ మ్యూజియం

ఉంచారు. దీన్ద్వారా సముద్రంలో లభ్యమయ్యే మత్స్య రాశుల గురించి కొనియాడవచ్చు కాకుండా జువాలజీ అభ్యసించే విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ కు ఇది చాలా ఉపయోగకరంగా ఉండనుంది. ఈ మొత్తం మ్యూజియంలో అరుదుగా లభ్యమయ్యే సముద్రపు ఆవు చేప స్పెషల్ అట్రాక్స్ గా నిలుస్తోంది. సముద్రపు పాము, మొసలి రకం సొరచేప, కలివిందలు సొరచేప, అండమాన్ నికోబార్ దీవుల్లో దొరికే గర్నార్డ్స్, తిమింగలాలు అళ్ళ రొయ్యలు, గుర్రపు డెక్క పీతలు, అస్సెంటికంటే మనం అత్యంత అరుదుగా చూసే సముద్రపు దోసకాయ, సముద్రపు లాంతరు, సీ అళ్లని చేపలు ఇక్కడ మనకు ప్రదర్శనలో కనిపిస్తాయి.

250 రకాల చేపల నమూనాలు..

ఈ మెరైన్ మ్యూజియంలో దాదాపు 250 నమూనాల చేపలను ప్రదర్శనగా ఉంచడం విశేషం. సాధారణంగా ప్రతి ఏటా నవంబరులో ఫిషింగ్ హార్బర్ జెట్టీలో నిలిచి ఉండే సర్వే నౌకల్లో ఫిషరీస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వాళ్ళు ఎగ్జిబిషన్ లు ఈ తరహా చేపలను డిస్ ప్లే లో ఉంచుతూ విద్యార్థులకు ఆయా వైరైటీ లపై అవగాహన కల్పించే ప్రక్రియ చేస్తూ ఉంటుంది. మరోవైపు మత్స్య శాఖ ఈ మ్యూజియం నిర్వహణకు అత్యాధునిక పద్ధతులను అనుసరిస్తున్నారు. దశాబ్దాల క్రితం లభ్యమైన చేపల నమూనాలు డిస్టర్బ్ అవకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆయా రకాల చేపల్లో ఫార్మాలిన్ కలిపి భద్రపరుస్తున్నారు. అందుకోసం ప్రత్యేకంగా తయారుచేసిన గాజు జార్లను వినియోగిస్తున్నారు.

విశాఖ సమాచారమ్

మంగళవారం 26-09-2023

అవయవ దానం అవశ్యకత

భారతదేశంలో అవయవ దానం అవశ్యకత చాలా ఉంది.. ప్రతి ఏటా చాలామంది అవయవాలు దొరకక చనిపోయే వాళ్ళు ఉంటారు.. ప్రస్తుతం మన దేశంలో మూడు వేలకు పైగా రిజిస్టర్ చేసుకొని అవయవ దానం కోసం వేచి చూస్తూ ఉన్నారు..

ధూమపానం,మద్యపానం, గుట్కా ,గుండె జబ్బులు, మధుమేహం, రక్తపోటు లాంటి జబ్బులు అవయవాలు పనిచేయకుండా పోయేటట్లు చేస్తాయి.. అటువంటి సమయంలో అవయవ మార్పిడి అవసరమవుతుంది..

యాక్సిడెంట్లో ప్రాణాలు కోల్పోయిన వారు బ్రెయిన్ డెడ్ అయితే వారి అవయవాలను వేరే వాళ్లకు దానం చేయడం వల్ల ఈ సమస్యను మనం అధిగమించవచ్చు.. దీనికోసం చాలా అవగాహన అవసరం.. భారతదేశం ఇప్పుడు ఈ ప్రతిజ్ఞ చేసే విధానాన్ని సరళతరం చేసింది.

మీరు నోట్ ఆర్గాన్ వెబ్సైట్ కి వెళ్లి రిజిస్టర్ చేసుకోవడానికి ప్రయత్నించండి.. మీ ఆధార్ నంబర్ లేదా ABHA లింక్డు ఫోన్ నెంబర్ నొక్కగానే ఒక ఓటిపి వస్తుంది.. అది ఎంటర్ చేయగానే మీకు ఓ పేజి ఓపెన్ అవుతుంది... అందులో మీరు ఏమి అవయవాలు దానం చేయాలనుకుంటున్నారో వాటి మీద టిక్ కొట్టి, మీ యొక్క ఎమర్జెన్సీ కాంటాక్ట్ నంబర్ అంటే మీ కొడుకుది గాని భార్యది కాని ఇవ్వాల్సి ఉంటుంది...మరల సబ్మిట్ చేయాలి.. అప్పుడు మరల ఒక ఓటిపి వస్తుంది.. అది ఎంటర్ చేయగానే మీరు మీ ప్రతిజ్ఞ సర్టిఫికెట్ డౌన్లోడ్ చేసుకోవడానికి అవకాశం వస్తుంది...

భారతదేశ చట్టాల ప్రకారం మీరు ప్రతిజ్ఞ చేసినా కానీ మీరు ఎవరికైతే కాంటాక్ట్ నెంబర్ అక్కడ ఇచ్చి ఉంటారో వాళ్ళ సమ్మతితోనే మీ అవయవాలు యాక్సిడెంట్లో లేదా చనిపోయే సమయంలో బ్రెయిన్డెడ్ అయినప్పుడు మాత్రమే తీసుకుంటారు... చట్ట ప్రకారం అన్ని పద్ధతులు అప్పుడు ఫాలో కావాల్సి ఉంటుంది...

ఇక ఆలస్యం ఎందుకు అవయవ దానం ప్రతిజ్ఞ సర్టిఫికెట్టు అవసరమైన ఫారంలో నింపి మనం వెంటనే డౌన్లోడ్ చేసుకుందాం.. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి అవయవ దానం చేసి వాళ్లకు పునర్జన్మనిద్దాం.

భూదాన్ - గ్రామదాన్ సవరణ బిల్లుతో పాటు పలు బిల్లులకు ఏపీ శాసనసభ ఆమోదం

ఏపీ అసెంబ్లీలో ఈరోజు పలు బిల్లులకు ఆమోద ముద్ర వేశారు. భూదాన్ - గ్రామదాన్ సవరణ బిల్లుకు ఆమోదం తెలిపారు. సభలో రెవెన్యూ మంత్రి మాట్లాడుతూ... ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న చట్టానికి కొన్ని మార్పులు చేశామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సవరణలు చేశామని చెప్పారు.

అసైన్డ్ భూములను ట్రాన్స్ ఫర్ చేసే సవరణకు కూడా శాసనభ ఆమోదం తెలిపింది. 20 ఏళ్లు దాటిన తర్వాత అమ్మకాలు చేసుకునేలా చట్ట సవరణ చేశారు. వైఎస్ఆర్ హయాంలో 7 లక్షల ఎకరాల అసైన్డ్ ల్యాండ్ అందజేశారని చెప్పారు. లంక భూములపై సాగుదారులకు సంపూర్ణ హక్కును కల్పిస్తున్నామని తెలిపారు.

డెఫ్ టెన్నిస్ క్రీడాకారిణి షేక్ జఫ్రీన్ కు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ లో గ్రూప్ 1 పోస్టు ఇస్తూ చట్ట సవరణ చేశారు.

ఆటోలు వంటి మూడు చక్రాల రవాణా వాహనాలకు లైఫ్ ట్యాక్స్ కాకుండా త్రైమాసిక పన్ను విధానాన్ని తీసుకొచ్చేలా మెటార్ వెహికల్ ట్యాక్సేషన్ సవరణ బిల్లుకు ఆమోదం తెలిపారు.

ఎలక్ట్రానిక్ కామర్స్ ఆపరేటర్ల ద్వారా వస్తువుల సరఫరాకు సంబంధించి కాంపౌజిట్ ట్యాక్స్ లో మార్పులు చేసే బిల్లుకు ఆమోదం తెలిపారు.

అంతర్జాతీయ యూనివర్శిటీలతో ఎంవోయూలు చేసుకునేలా రెండు యూనివర్శిటీలకు గుర్తింపు ఇచ్చేలా ప్రైవేట్ యూనివర్శిటీల చట్టంలో సవరణకు ఆమోదం తెలిపారు. అపోలో యూనివర్శిటీ, మోహన్ బాబు యూనివర్శిటీలకు అవకాశం కల్పించేలా మార్పులు చేశారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

విందరు ప్రకటన నెం. WAT-TRD-11-23-24, తేదీ: 15.09.2023

పని పేరు మరియు స్థానం: అమృత్ భారత్ స్కీమ్ క్రింద బొబ్బిలి, పార్వతీపురం మరియు దామన్‌తోడి స్టేషనులకు అప్ గ్రేడేషన్ కొరకు TRD మెకానైజేషన్ పనులు.

విందరు విలువ: ₹ 65,42,311/-, బయానా: ₹ 1,30,900/-, పని పూర్తి చేయు కాలం: 09 నెలలు.

విందరు ముగింపు నాటి మరియు సమయం: 09.10.2023 సా 1500 గంటలకు

పూర్తి వివరములు & విందరు డాక్యుమెంట్లు లభించు వెబ్సైట్: http://www.ireps.gov.in.

సీనియర్ డివిజనల్ ఎంజినీర్ ఇంజనీరు (TRD), విజాగ్

PR-603/0/23-24

బెంగళూరులో అరకు కాఫీ పె విలియన్ ప్రారంభించిన అరకు ఎంపీ జి. మాధవి

పాడేరు, (విశాఖ సమాచారమ్): బెంగళూరులో అరకు కాఫీ పెవిలియన్ ను అరకు పార్లమెంట్ సభ్యురాలు జి. మాధవి, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ సోమవారం ప్రారంభించారు. బెంగళూరులో జరిగిన ప్రపంచ కాఫీ కాన్ఫరెన్స్లో అరకు ఎంపి జి.మాధవి, ఐటిడిఎ పివో వి అభిషేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరకు కాఫీ పేమిలియన్ ను ప్రారంభించారు. అరుకు కాఫీ అంతర్జాతీయ ఖ్యాతిని పొందిందని ఎంపీ చెప్పారు.

ఈ కార్యక్రమంలో కాఫీ ఏడి ఎన్. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం కు 215 అర్జీలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జగనన్నకు చెబుదాం(జెకేసీ) కార్యక్రమం ద్వారా అందిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా స్థాయి జగనన్నకు చెబుదాం -స్పందన కార్యక్రమం సామర్లకోట, పెద్దాపురం మండలాలకు సంబంధించి సోమవారం సామర్లకోట యార్లగడ్డ వెంకట సుబ్బరావు కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా,జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ, జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధర్ రెడ్డి, ఐటీడీ సీతంపేట ఎ.రమణారెడ్డి, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎన్.పి.సత్యనారాయణ, జే. సీతారామరావు తదితరులతో కలిసి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలస్థాయిలోనూ జగనన్న చెబుదాం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం కింద స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారాలు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకొని మండల స్థాయి సమస్యలపై దృష్టి పెట్టాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగం, ఉపాధి వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, భూ సమస్యలు, హౌసింగ్, తాగునీరు, మురుగు కాలువలు వంటి అంశాలపై మొత్తం-215 అర్జీలు అందాయని వాటి పరిష్కారం నిమిత్తం ఆయా శాఖల అధికారులకు పంపించడం జరిగిందని కలెక్టర్ కృతికా శుక్లా వివరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి జీఎస్ఎస్ శ్రీనివాసు..వివిధ విభాగాధిపతులతో కలిసి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం-295 అర్జీలు అందాయి.

అక్టోబర్ ఒకటి నుండి జగనన్న ఆరోగ్య సురక్ష

పాడేరు, (విశాఖ సమాచారమ్): అక్టోబర్ ఒకటవ తేదీ నుండి 45 రోజుల పాటు నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ప్రణాళికా బద్ధంగా, పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ దిశగా ప్రతి వ్యక్తీ ఆరోగ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఇంటింటి సర్వే జరుగుతోందని, తద్వారా ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా బిపి, షుగర్, పరీక్షలు నిర్వహించి తగు మందులు అందజేయాలన్నారు. అదే విధంగా క్రానిక్ వ్యాధులైన కేన్సర్, గుండె పోటు, కిడ్నీ సమస్యలు లాంటివి గుర్తించి ఆయా మండలాలలో నిర్వహించే వైద్య శిబిరాలకు తరలించి స్పెషలిస్ట్ డాక్టర్ల పర్యవేక్షణలో చికిత్స అందించాలని, అవసరమైతే ఉన్నత ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. అందుకు అవసర మయ్యే ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేసారు. ఇందులో తహసిల్దార్లు, ఎంపిడిఓలు కీలక పాత్ర వహించాలని సూచించారు.

ఇంటింటి సర్వేలో వాలంటీర్లు పాల్గొనటం లేదని తన దృష్టికి వచ్చిందని, వాలంటీర్లు తప్పనిసరిగా పాల్గొనే విధంగా తగు ఆదేశాలు జారీ చేయాలని ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా మన జిల్లాలో రక్త హీనతతో భాద పడేవారు, పౌష్టికాహార లోపంతో భాద పడేవారు, ఎక్కువగా ఉన్నారని వారిని గుర్తించి వైద్య శిబిరాలకు తరలించి చికిత్స అందించాలని కోరారు. ఇంటింటి సర్వే రెండు బృందాలుగా నిర్వహించాలని, ప్రతి ఇంటినీ తప్పని సరిగా కవర్ చేయాలని సూచించారు. అదేవిధంగా వైద్య శిబిరాల నిర్వహణకు తగు స్థలం సమయం గుర్తించి రెండు, మూడు రోజుల ముందుగా ఆయా గ్రామాలలో విస్తృత ప్రచారం గావించాలని ఆదేశించారు.

ముఖ్యంగా జగనన్న ఆరోగ్య శిబిరం కేవలం వైద్య శాఖకు చెందినదిగా భావించవద్దని, ఇందులో స్త్రీ, శిశు సంక్షేమం, విద్యా శాఖలు కూడా పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని ఆదేశించారు. ఎటువంటి గ్యాప్ లను సహించబోనని హెచ్చరించారు. అంగన్వాడీ కేంద్రాలలో, పాటశాలలలో బరువు తక్కువ, రక్త హీనత, ఎదుగుదల లోపం గల పిల్లలను గుర్తించి వారిని కూడా వైద్య శిబిరాలకు తరలించి చికిత్సలు అందించాలన్నారు. ప్రతి మండలానికి కనీసం ఇద్దరు ప్రత్యేక వైద్య నిపుణులు విధులు నిర్వహిస్తారని, వారి ఫోన్ నంబర్లను ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు షేర్ చేయాలని డిఎం అండ్‌హెచ్ఓ కు ఆదేశించారు. జిల్లా లో ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలన్నారు.

జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ ఒకటి నుండి 45 రోజుల పాటు 290 జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. నేడు (మంగళవారం) దిగువ మారాపుట్టు లో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరాన్ని సైలట్ ప్రాజెక్ట్ కింద నిర్వహిస్తామని, తద్వారా లోపాలు, లోటు పాటులు తెలుసుకుని వాటిని అధిగమించటానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు. ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

ఈ వీడియో సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ బాష, రాష్ట్ర నోడల్ అధికారి డా. రమేష్ బాబు, డిసిహెచ్ఎస్ డా. కృష్ణ రావు, టి.బి నియంత్రణాధికారి డా. విశ్వేశ్వర నాయుడు, మండలాల నుండి తహసిల్దార్లు, ఎంపిడిఓలు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారు-ప్రసాద్

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): ఎటువంటి ఆధారాలు చూపకుండా రాజకీయ కక్షతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడును అన్యాయంగా అరెస్టు చేసినందుకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పుతారని తెలుగుదేశం పార్టీ బీసీసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, న్యాయవాది కె. ప్రసాద్ అన్నారు. సోమవారం కృష్ణంపాలెంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులుతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా పాలన చేయాల్సిన వారు రాజ్యాంగ విరుద్ధంగా పాలన చేస్తున్నారని ఆరోపించారు.రెండు తెలుగు రాష్ట్రాలను ప్రగతి పథంలో నడిపించి ప్రపంచ దేశాల్లో ఎనలేని గుర్తింపు పొందిన చంద్రబాబు నాయుడుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక రాజకీయ కక్షతో అరెస్టు అన్యాయం అంటూ ప్రపంచ దేశాల్లోను, రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ఆయన అభిమానులు,విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేస్తు చంద్రబాబుపై తమకు ఉన్న అభిమానాన్ని చాటుకుంటున్నారన్నారు. నీతికి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శణం చంద్రబాబు అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చంద్రబాబు నాయుడును ఎదురుకోలేక అన్యాయంగా అరెస్టు చేయించి ఏదో సాధించేశామని ప్రభుత్వ పెద్దలు సంభరపడుతున్నారని,ఈ అరాచక పాలనను చూసి విసుగుచెందిన ప్రజలు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటుతో దీటుగా తగిన గుణపాఠం చెప్పేందుకు ఎదురు చూస్తున్నారన్నారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నిన నిజాయితీ పరుడైన చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న కాలనీ లో జరుగుతున్న హౌసింగ్ నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

కాకినాడ, (విశాఖ సమాచారమ్): సామర్లకోట ఈటీసీ జగనన్న కాలనీలో జరుగుతున్న హౌసింగ్ నిర్మాణాలు, ఇతర పనులను సోమవారం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా.. హౌసింగ్, డ్వామా, మున్సిపాలిటీ, పబ్లిక్ హెల్త్, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. గృహ నిర్మాణాలు, పైలాన్, పార్కు, అంతర్గత రహదారులకు సంబంధించిన పనుల పురోగతిని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఉన్న నేపథ్యంలో సామర్లకోట ఈటీసీ కాలనీలో చివర దశకు చేరుకున్న పనులన్నిటిని వేగవంతం చేసి సకాలంలో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధికారులు ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వివిధ వెంట హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, సామర్లకోట మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, కాకినాడ, పెద్దాపురం డీఎల్టీవోలు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దసరాకు శ్రీ సర్వకామదాంబ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం కోటవీధిలో నున్న భోగలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నూతన పాలకవర్గం కార్యనిర్వహణ అధికారి కీర్తి ఆదినారాయణ సమక్షంలో నూతన దేవాలయ అభివృద్ధి ని గూర్చి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ అళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ రానున్న దసరా నవరాత్రులు శ్రీ సర్వకామదాంబ అమ్మవారి ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, లలితా పారాయణము, అమ్మవారి అవతార అలంకారణాలుతో, దీప కాంతులతో తీర్చి దిద్దడం, భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తామని, అలాగే అమ్మవారి నవరాత్రులు ఉత్సవాలు వైభవంగా జరిపించేందుకు సమావేశం లో కమిటీ నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు కొణతాల కృష్ణం రాజు, వాసుపల్లి తాతయ్యలు, కాండ్రేగుల రాము, సింగంపల్లి రాజేశ్వరి, కొణతాల అప్పాజి, మెలిపాక దుర్గ, పేరూరి నారాయణ రావు లు పాల్గొని మొదటి ధర్మకర్తల సమావేశములో పలు అభివృద్ధి కార్యక్రమములు చేయుటకు నిర్ణయములు తీసుకొనుట జరిగినది.

పెరుగుబజార్‌వద్ద భారీ అన్న సమారాధన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని బంగారు మర్కెట్, వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో పెరుగు బజారు వద్ద శ్రీ వినాయక నవరాత్రి మహోత్సవ భాగంగా సోమవారం భారీ అన్న సమారాధాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ సీఐ దాడీ మోహన్ రావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న సమారాధాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో. అనకాపల్లి బంగారం మర్కంట్ అసోసియేషన్ అధ్యక్షులు కొణతాల రాజేంద్ర, బుద్ధ శ్రీనివాసరావు, వెల్లూరు శ్రీనివాసరావు, మల్ల దివాకర్,తలారి లక్ష్మిప్రసాద్, బొడ్డేడ శ్రీనివాసరావు, పీల మోహనరావు,కర్రి మల్లేశ్వరరావు, కోరుమిల్లి సత్యనారాయణ,లక్క బాబు, లింగేశ్వరరావు, బంగారు మర్కంట్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

5 నిమిషాల్లో గ్లోయింగ్ స్కిన్ పొందడానికి 'ఈ' ఫేషియల్ ప్యాక్ ఉపయోగించండి..!

అందమైన మెరిసే చర్మం కావాలన్నదే అందరి కోరిక. నేడు చాలా మంది తమ ముఖాన్ని, చర్మాన్ని కాంతివంతంగా ఉంచుకోవడానికి అనేక మార్గాలను అనుసరిస్తున్నారు. మార్కెట్‌లో లభించే సరికొత్త క్రీములను ముఖానికి పూయడం, పార్లర్‌కు వెళ్లడం, ఎండకు భయపడి ఎయిర్‌కండీషనర్‌లో ఉండడం వంటి వాటి ప్రయత్నాలే ఉంటాయి.

నిజానికి వీటన్నింటిని పాటించడం వల్ల మనకు మెరిసే చర్మం లభించదు. మన చర్మం సహజసిద్ధంగా మెరిసిపోవాలంటే అతిగా చేయాల్సిన అవసరం లేదు. మీరు చేయాల్సిందల్లా మీ దినచర్యలో కొన్ని మార్పులు చేసుకోవడం.

బిజీ వర్క్ షెడ్యూల్ నుండి సౌమరితనం వరకు, మనలో చాలా మంది మన చర్మానికి మనం కోరుకునే దానికంటే తక్కువ సమయాన్ని కేటాయిస్తారు. అయితే ఈ 5 నిమిషాల ఫేషియల్‌లో సౌమరితనం ఉన్నవారు కూడా ఆరోగ్యకరమైన, మెరిసే చర్మాన్ని పొందవచ్చు. ఇక్కడ మీరు మెరిసే చర్మాన్ని పొందడానికి 5 నిమిషాల్లో వేసుకోగలిగే ఫేషియల్ ప్యాక్ గురించి తెలుసుకోవచ్చు.

అవసరమైనవి: మెరిసే చర్మం మంచి ఆరోగ్యానికి చిహ్నం. మరోవైపు, పొడి లేదా నిస్తేజమైన చర్మం మీ ఉత్తమమైన చర్మం కంటే తక్కువగా ఉంటుంది. మీ చర్మం మెరుస్తూ ఉండటానికి మీరు గంటల తరబడి పార్లర్‌లో గడపాల్సిన అవసరం లేదుబీ బదులుగా, మీకు సరైన పదార్థాల అవసరం. అవి రోజ్ వాటర్, టొమాటో, అలోవెరా జెల్ మరియు ముల్తానీ మిట్టి.

క్లెన్సింగ్: ముందుగా మీ చర్మంలోని మురికి మరియు చనిపోయిన చర్మ కణాలను శుభ్రపరచడం ద్వారా ప్రారంభిద్దాం. తర్వాత, కొద్దిగా రోజ్ వాటర్ తీసుకుని, మీ చర్మాన్ని శుభ్రం చేయడానికి మీ ముఖమంతా అప్లై చేయండి. ఇది టోనర్‌గా పనిచేస్తుంది. మీ చర్మ రంధ్రాలను బిగించడంతో పాటు, రోజ్‌వాటర్‌లో యాంటీ ఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. అవి చర్మానికి మేలు చేస్తాయి. అందువల్ల, ఇవి చర్మ సమస్యలను నివారిస్తాయి.

స్క్రబ్బింగ్: తరువాత, మీరు స్క్రబ్ చేయాలి. మీ ముఖాన్ని శుభ్రపరిచేటప్పుడు టొమాటో ఉపయోగించడానికి ఉత్తమమైన పదార్థం. టొమాటోలను సగానికి సగం పొడుగు కట్ చేసి, వాటిని వృత్తాకార కదలికలలో చర్మంపై రుద్దండి. ఇది చర్మంపై డార్క్ స్పాట్‌లను తొలగించడంలో సహాయపడుతుంది. బ్లాక్‌హెడ్స్‌ను తొలగించడంలో కూడా ఇది మేలు చేస్తుంది. టొమాటోలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చర్మానికి ఎంతో మేలు చేస్తాయి.

మసాజ్: ఇప్పుడు మసాజ్ కోసం కలబంద రసాన్ని మీ అరచేతి వేసుకుని చర్మంపై కొన్ని నిమిషాలు రుద్దండి. కలబందలో మాయిశ్చరైజింగ్ గుణాలు ఉండటం వల్ల అవి మీ చర్మాన్ని కాంతివంతంగా మరియు మృదువుగా చేస్తాయి. కలబంద ప్రయోజనాలు మీకు మృదువైన చర్మాన్ని అందిస్తాయి మరియు వృద్ధాప్య సంకేతాల రూపాన్ని తగ్గిస్తాయి.

ముల్తానీ మిట్టి: మీ 5-నిమిషాల 'ఫేషియల్' యొక్క చివరి దశ మీ ముఖానికి తక్కువ మెరుపు కోసం ఫేస్ ప్యాక్‌ని అప్లై చేయడం. తరువాత, ముల్తానీ మట్టిని నీరు, పాలు లేదా పెరుగుతో మిక్స్ చేసి మీ ముఖానికి ఒక నిమిషం పాటు అప్లై చేయండి. ముల్తానీ మట్టి మీకు స్పష్టమైన చర్మాన్ని అందించడంలో సహాయపడుతుంది మరియు మీ ముఖంపై ఉన్న అన్ని మొటిమలు లేదా వృద్ధాప్య సంకేతాలను వదిలించుకోవడానికి మీకు సహాయం చేస్తుంది.

ఈ విటమిన్లు తీసుకుంటే పొట్ట ఆరోగ్యంగా ఉంటుంది..!

గట్ హెల్త్ పైనే మన పూర్తి శరీర ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. మనం తినే ఆహారాన్ని జీర్ణం చేయడంతోపాటు శరీరానికి అవసరమైన పోషకాలను శోషించుకొని వ్యర్థాలను బయటకు నెట్టివేయడంలో ఇది ప్రధాన పాత్ర పోషిస్తుంది. గట్ హెల్త్ సరిగ్గా లేకపోతే..ఎసిడిటీ, గ్యాస్, అజీర్ణం , పొత్తికడుపు తిమ్మిరి, పుల్లని త్రేనుపు, గుండెల్లో మంట, నిరాశ వంటి సమస్యలు ఎదురవుతాయి. గట్ ఆరోగ్యం సరిగ్గా లేకపోతే, ఇతర భాగాల్లోనూ సమస్యలు వచ్చే ముప్పు ఉంటుంది. గట్ హెల్త్‌ను కాపాడుకోవడానికి.. సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం. అయితే, కొన్ని విటమిన్లు ప్రత్యేకంగా గట్ ఆరోగ్యానికి మద్దతునిస్తాయి. ఇవి గట్ హెల్త్ మెరుగుపరుస్తాయి. గట్ ఆరోగ్యానికి మేలు చేసే విటమిన్లు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం..?

విటమిన్ ఎ.. విటమిన్ ఎ కొవ్వులో కరిగే విటమిన్, ఇది రోగనిరోధక పనితీరులో కీలకపాత్ర పోషిస్తుంది. విటమిన్ ఎ గట్ లైనింగ్ హెల్త్ కాపాడటానికీ.. ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. విటమిన్ ఏ జీర్ణవ్యవస్థను క్రమబద్ధీకరించే కణాల విచ్ఛిన్నం, నమగ్రతను నియంత్రించడానికి సహాయపడుతుంది. విటమిన్ ఏ గట్ లైనింగ్ పోషకాలను సరిగ్గా గ్రహించేలా చేస్తుంది, హానికరమైన పదార్థాలు రక్తప్రవాహంలోకి రాకుండా చేస్తుంది. విటమిన్ ఏ సమృద్ధిగా పొందడానికి.. బొప్పాయి, క్యారెట్, ఆకుకూరలు, గుడ్లు, చేపనూనె, పాలు, గుమ్మడి పండు, జామ పండు, కాలేయం, చెన్న, టొమాటో వంటి ఆహారాలు తీసుకోండి.

విటమిన్ డి.. విటమిన్ 'డి' ని "సన్‌షైన్ విటమిన్" అని పిలుస్తారు. విటమిన్ డి ఎముక ఆరోగ్యానికి మాత్రమే కాకుండా .. గట్ ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. విటమిన్ డి రోగనిరోధక వ్యవస్థను మాడ్యులేట్ చేయడానికి, ప్రేగులలో మంటను తగ్గించడానికి సహాయపడుతుంది. విటమిన్ డి లోపం ఇన్ఫ్లమేటరీ ప్రేగు వ్యాధి, ఇరిటేటబుల్ బౌల్ సిండ్రోమ్ వంటి అనారోగ్యాలకు దారితీస్తుందని అధ్యాయనాలు చెబుతున్నాయి. విటమిన్ డి పొందడానికి ఉదయం, సాయంత్రం పూట 15 నిమిషాల పాటు సూర్యరశ్మిలో ఉండండి. మీ ఆహారంలో కాడ్, షార్క్, చేపల కాలేయనూనె, పాలు, క్యాబేజీ, గుడ్డు వంటి ఆహారాలు తీసుకోండి.

బి గ్రూప్ విటమిన్స్.. బి1 (థయామిన్), బి2 (రిబోఫ్లావిన్), బి3 (నియాసిన్), బి6 (పిరిడాక్సిన్), బి9 (ఫోలేట్), బి12 (కోబాలమిన్)తో సహా బి విటమిన్లు పేగు ఆరోగ్యాన్ని నిర్వహించడానికి సహాయపడతాయి. జీర్ణవ్యవస్థలో ప్రయోజనకరమైన బ్యాక్టీరియా కమ్యూనిటీ అయిన గట్ మైక్రోబయోమ్‌కు మద్దతు ఇవ్వడంలో బి విటమిన్లు కీలక పాత్ర పోషిస్తాయి. బి విటమిన్ల పొందడానికి, మీ ఆహారంలో కోడిమాంసం, పాలు, గుడ్లు, మొక్కజొన్న, గోధుమ, మొలకెత్తే గింజలు, ఆకుకూరలు, ధాన్యాలు, పండ్లు తీసుకోండి.?

విటమిన్ సి.. ఇది నీటిలో కరిగే విటమిన్. గాయాలు త్వరగా మానడానికి, రోగనిరోధక శక్తి పెరగడానికి, వికిరిన ఎముకలు త్వరగా అతుక్కోవడానికి విటమిన్ సి ఉపయోగపడుతుంది. విటమిన్ సి ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, ఇది ఆక్సికరణ ఒత్తిడి, వాపు నుంచి గట్ లైనింగ్‌ను రక్షించడానికి సహాయపడుతుంది. గట్ లైనింగ్‌ను రక్షించే.. కొల్లాజెన్ ఉత్పత్తికి కూడా మద్దతు ఇస్తుంది. సిట్రస్ జాతి ఫలాలు (నిమ్మ, ఉసిరి), జామకాయలు, టొమాటో, ఆకుకూరల్లో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది.

రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోతున్నారా..?



రాత్రి త్వరగా నిద్రపోయి, తెల్లవారుజామునే నిద్రలేవాలని పెద్దలు అంటూ ఉంటారు. అయితే, మనలో చాలామంది దీనికి రివర్స్ ఫాలో అవుతూ ఉంటారు. ఈ డిజిటల్ యుగంలో.. యువత, కాలేజి స్టూడెంట్స్ అర్ధరాత్రి వరకు ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు ముందేసుకుని కూర్చుంటున్నారు. కొందరు పనిలో పడి.. రాత్రి 12 దాటినా మేలకువగానే ఉంటున్నారు. రాత్రి బాగా పొద్దుపోయాక నిద్ర పోవడం, ఆలస్యంగా లేవడం వల్ల మన 'జీవ గడియారంలో ఎన్నో మార్పులు జరుగుతాయని నిపుణులు అంటున్నారు. దీంతో శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరిస్తున్నారు. బ్రిటన్‌లోని నార్త్ వెస్ట్రన్, సర్రే యూనివర్సిటీలు ఇటీవల జరిపిన పరిశీలన ప్రకారం.. రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోయేవారిలో డయాబెటిస్, మానసిక సమస్యలు, నాడీ సంబంధ సమస్యలు, ఉదర కోశ, గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతాయని వెల్లడైంది.

ఆయుర్దాయం తగ్గిపోతుంది..

లాన్సెట్ ఆరోగ్య అధ్యయనంలో భాగంగా దక్షిణ కొరియాలోని 3757 మందిని ఒక బృందం పరిశీలించింది. 16.7 సంవత్సరాల పరిశోధన తర్వాత, 40 నుంచి 69 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తులు నిద్రపోవడానికి ఎక్కువ సమయం తీసుకునేవారి ఆయుర్దాయం తగ్గే ప్రమాదం ఉందని గుర్తించారు. మనం ఆరోగ్యంగా ఉండటానికి నిద్ర చాలా ముఖ్యమైన అధ్యయనం స్పష్టం చేసింది.

అభిజ్ఞా పనితీరు దెబ్బతింటుంది.. రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోవడం వల్ల.. జ్ఞాపకశక్తి, నిర్ణయం తీసుకోవడం, సమస్య-పరిష్కారం వంటి అభిజ్ఞా విధులు దెబ్బతింటాయి. ఇది ఏకాగ్రత, ఉత్పాదకతపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుంది. శారీరక, మానసిక శ్రేయస్సు కోసం నిద్ర చాలా అవసరం. దీర్ఘకాలిక నిద్రలేమి అభిజ్ఞా పనితీరు, మానసిక స్థితి, మొత్తం ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది.

బరువు పెరుగుతారు.. నిద్రవిధారం క్రమరహితంగా ఉంటే.. హార్మోన్ల సమతుల్యతపై ప్రభావం పడుతుంది. ముఖ్యంగా ఆకలి, జీవక్రియలను నియంత్రిస్తాయి. రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోయేవారికి.. ఊబకాయం, అధిక బరువు ముప్పు పెరుగుతుంది. నిద్ర అస్థిరంగా ఉన్నప్పుడు, లెప్టిన్, గ్రెలిన్ వంటి ఆకలి, సంపూర్ణతను సూచించే హార్మోన్లు అసమతుల్యత చెందుతాయి. దీనివల్ల ఆహారం ఎక్కువగా తింటూ ఉంటారు. కేలరీలను సమర్థవంతంగా బర్న్ చేసే సామర్థ్యాన్ని తగ్గించవచ్చు. తద్వారా బరువు పెరుగుతారు.

రోగనిరోధక వ్యవస్థ బలహీనపడుతుంది.. దీర్ఘకాలిక నిద్ర లేమి రోగనిరోధక వ్యవస్థపై హానికరమైన ప్రభావాలను కలిగిస్తుంది. శరీరానికి స్థిరంగా తగినంత విశ్రాంతి లేనప్పుడు, అనారోగ్యాలు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించే దాని సామర్థ్యం రాజీపడుతుంది. అవసరమైన రోగనిరోధక కణాలు, ప్రతిరోధకాలను ఉత్పత్తి చేసే రోగనిరోధక వ్యవస్థ సామర్థ్యం తగ్గిపోతుంది.

షుగర్ పెరుగుతుంది. 7 గంటల కంటే తక్కువ నిద్రపోవడం మధుమేహం నిర్వహణను గణనీయంగా క్లిష్టతరం చేస్తుంది. నిద్రలేమి ఇన్సులిన్ నిరోధకతను పెంచుతుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం శరీరానికి మరింత సవాలుగా మారుతుంది. రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోతే.. హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తుంది. ఈ కారకాలు డయాబెటిస్ ఉన్న వ్యక్తుల్లో బ్లడ్ షుగర్ లెవల్స్‌ను తగ్గించడం కష్టం అవుతుంది.

కిడ్నీలు కాపాడుకోవాలంటే ?

ఇటీవల కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతూ.. ఆసుపత్రి పాలవుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇందుకు ప్రధాన కారణం ఆహారపు అలవాట్లేనని నిపుణులు చెబుతున్నారు. సొంత అలవాట్లను నియంత్రించుకోలేకపోవడంతో శరీరానికి హాని కలుగుతుందని అంటున్నారు. మధ్య వయస్సు వచ్చేసరికి కిడ్నీ సంబంధిత వ్యాధికి గురికాకుండా ఉండాలంటే.. చిన్న వయసు నుంచే కొన్ని ఆహారపు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. ఏయే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలో ఇక్కడ తెలుసుకోండి.

ఆధికంగా ఉప్పు వినియోగం: ఆహారంలో ఉప్పు వినియోగం ఎక్కువగా ఉండకూడదు. అధిక ఉప్పు వినియోగం అధిక రక్తపోటుకు కారణమవుతుంది. దీంతో మూత్రపిండాలకు హాని కలిగించే అవకాశం ఉంటుంది.

అధిక ప్రొటీన్ తీసుకోవడం: ప్రొటీన్ మన శరీరానికి ఎంతో ముఖ్యం. కానీ అధిక ప్రొటీన్ తీసుకోవడం మూత్రపిండాలపై కూడా ప్రభావం చూపుతుందని నిపుణులు సూచిస్తున్నారు. యువత మాంసాహారం వంటి అధిక ప్రొటీన్లు కలిగిన ఆహారాన్ని లిమిటెల్ తీసుకోవాలని సూచిస్తున్నారు.

అతిగా టీ, కాఫీ తాగడం: టీ, కాఫీ, ఇతర కెఫిన్ కలిగిన పానీయాల అధిక వినియోగం మూత్రపిండాలపై ప్రభావం చూపుతుందని అంటున్నారు. ముఖ్యంగా చిన్న వయస్సులో, ప్రజలు అలసటను నివారించడానికి ఇలా చేస్తారు, ఇది దీర్ఘకాలికంగా ప్రమాదకరంగా ఉంటుంది.

వేయించిన ఆహారాన్ని తినడం: ఎక్కువ నూనె, వేయించిన ఆహారం తింటే అధిక బరువుకు కారణం అవుతుంది. ఇది మూత్రపిండాలపై ప్రభావం చూపుతుంది. ఫ్రెంచ్ ఫ్రైస్, చిప్స్ లేదా చికెన్ ఫ్రైస్ వంటి వాటిని తినే అలవాటు ఉంటే మానుకోండి.

మద్యం సేవించడం: మద్యపానం అలవాటు అన్నింటికి ప్రమాదమే. ముఖ్యంగా కిడ్నీ సంబంధిత వ్యాధులకు కారణం అవుతుంది. మద్యం ఎక్కువగా తీసుకునే వారి కిడ్నీలు త్వరగా పాడవుతాయి. మద్యపానానికి ఎంత దూరంగా ఉంటే.. మీరు అంత ఆరోగ్యంగా ఉంటారు.

మీరూ క్రీమ్ బిస్కెట్లు తింటున్నారా?

చాలా మంది బిస్కెట్లు ఇష్టంగా తింటుంటారు. క్రీమ్ బిస్కెట్లు, సాల్ట్ బిస్కెట్లు, బేకరీ బిస్కెట్లు, క్రీమ్ క్రాకర్లు, మేరీ బిస్కెట్లు ఇలా ఆకలిగా అనిపించిన ప్రతిసారి ఇష్టమైన బిస్కెట్లు లాగించేస్తుంటారు. సాధారణంగా బిస్కెట్లు మనకు ఆల్ టైమ్ ఫేవరేట్ స్నాక్స్. బిస్కెట్ ప్యాకెట్, ఓ నీళ్ల బాటిల్ ఉంటే చాలు ఆకలి క్షణాల్లో మాయం అవుతుంది.

చాలా మంది ఒకేసారి ప్యాకెట్‌లోని 8-10 బిస్కెట్లు తింటుంటారు. కానీ ఇది ఎంతమాత్రం మంచిది కాదంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇలా తినడం వల్ల శరీరానికి అనేక విధాలుగా హాని తలపెడుతుందట. ముఖ్యంగా జీర్ణ సమస్యలు రావచ్చు, మలబద్ధకం సమస్య తలెత్తే ప్రమాదం ఉందంటున్నారు.

ముఖ్యంగా క్రీమ్ బిస్కెట్లలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఫ్యాట్ కూడా ఎక్కువగానే ఉంటుంది. కాబట్టి ఒకేసారి ఎక్కువ సంఖ్యలో క్రీమ్ బిస్కెట్లు తింటే బరువు వేగంగా పెరుగుతారట.

బరువు పెరగడం వల్ల బ్రెగ్గిజైడ్స్, కొలెస్ట్రాల్ సమస్యలు వస్తాయి. అందువల్లనే ఆకలిగా అనిపించినప్పుడు బిస్కెట్లు లాగించేయకూడదట. పొరపాటున కూడా క్రీమ్ బిస్కెట్లు తినకూడదు. ఇది గుండె సమస్యల ప్రమాదాన్ని సైతం పెంచుతుంది.క్రీమ్ బిస్కెట్లు తీపి రుచి మరింతగా ఆకట్టుకుంటుంది. ఈ బిస్కెట్‌లోని తీపి సమస్యకు ప్రధాన కారణం. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ రకమైన బిస్కెట్ కడుపులోకి చేరిన తర్వాత రక్తంలో చక్కెర స్థాయిని త్వరగా పెంచుతుంది. షుగర్ ఉన్నవారు క్రీమ్ బిస్కెట్లు తినకూడదు.

క్రీమ్ బిస్కెట్లలో బ్యూటిలేటెడ్ హైడ్రాక్సీయానిసోల్, బ్యూటిలేటెడ్ హైడ్రాక్సీటోల్యూన్ అనే రెండు పదార్థాలు ఉంటాయి. ఈ రెండు శరీరానికి చాలా హానికరం. బిస్కెట్లను మైదా పిండితో తయారు చేస్తారు. కానీ ఓట్స్‌తో తయారు చేసిన బిస్కెట్లలో క్రీమ్ ఉండదు. మైదాతో తయారు చేసే క్రీమ్ బిస్కెట్లలో కార్బోహైడ్రేట్స్ అధికంగా ఉంటాయి. వీటిని రోజూ తీసుకోవడం వల్ల కూడా మలబద్ధకం వస్తుంది.

అందుకే కళ్ల చుట్టూ నల్లటి వలయాలు.. ..!

రాత్రిళ్లు కంటి నిండా నిద్రపట్టకపోయినా.. పని ఒత్తిడి, ఎక్కువ సేపు ల్యాప్‌టాప్ లేదా మొబైల్ స్క్రీన్ చూడటం.. వంటి పలు కారణాల వల్ల కళ్ల చుట్టూ నల్లటి వలయాలు ఏర్పడుతుంటాయి. లైఫ్‌స్టైల్ డార్క్ సర్కిల్స్ సమస్య మరింత తీవ్రతరం చేస్తుంది. అయితే, ఇది కేవలం డ్రైన్, నిద్రలేమి, స్క్రీన్ చూడటం వల్ల మాత్రమే కాకుండా శరీరంలో పోషకాహార లోపం వల్ల కూడా కళ్ల చుట్టూ నల్లటి వలయాలు ఏర్పడతాయి.

ప్రతి రాత్రి నిద్రపోయే ముందు కంటి చుట్టూ క్రీమ్ వాడటం వల్ల నల్లటి వలయాలు పెరగకుండా నిరోధించలేం. అందుకు ఆహారంపై కూడా దృష్టి పెట్టాలి. పోషకాహార లోపం వల్ల కూడా నల్లటి వలయాలు పెరుగుతాయి. విటమిన్ ఎ చర్మంపై యాంటీ ఏజింగ్ ఇంగ్రిడియంట్‌గా పనిచేస్తుంది. ఇది చర్మం స్థితిస్థాపకతను పెంచడంలో సహాయపడుతుంది. ముడతలు, చర్మ అలర్జీలను నివారించడానికి పనిచేస్తుంది. విటమిన్ ఎ కంటి చుట్టూ నల్లటి వలయాలను తొలగించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆహారంలో ఎరుపు-పసుపు-ఆకుపచ్చ క్యాప్సికమ్, బొప్పాయి, పాలకూర వంటి కూరగాయలు, పండ్లను అధికంగా తీసుకోవాలి.

చర్మ సంరక్షణ కోసం విటమిన్ సి అధికంగా ఉండే పండ్లు, కూరగాయలను తినడం చాలా అవసరం. విటమిన్ సి చర్మంలో కొల్లాజెన్ పెరుగుదలకు సహాయపడుతుంది. ఇది చర్మానికి రక్త ప్రసరణను పెంచి.. కణాలకు ఆక్సిజన్ సరఫరాను అందిస్తుంది. కాబట్టి మీ రోజువారీ ఆహారంలో నిమ్మ, ఉసిరి, బెర్రీలు మొదలైనవి ఉండేలా చూసుకోవాలి.

చర్మ సంరక్షణలో విటమిన్ ఇ కూడా చాలా అవసరం. ఇది చర్మంపై ముడతలు, కళ్ల చుట్టూ ఉబ్బినట్టు ఉండటాన్ని నివారిస్తుంది. విటమిన్ ఇ లోని యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఆక్సికరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. విటమిన్ ఇ అధికంగా ఉండే వాల్ నట్స్, చియా సీడ్స్, ఫ్లాక్స్ సీడ్స్ మొదలైన వాటిని రోజువారీ ఆహారంలో తీసుకోవాలి.

కళ్ల చుట్టూ నల్లటి వలయాలను తగ్గించడంలో విటమిన్ కె అధికంగా ఉండే ఆహారాలను కూడా తీసుకోవాలి. విటమిన్ కెలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇది చర్మంపై మచ్చలను తొలగించడంలో సహాయపడుతుంది. పచ్చి కూరగాయలు ఎక్కువగా తినాలి. శరీరంలో ఐరన్ లోపం ఉన్నా కళ్ల చుట్టూ నల్లటి వలయాలు ఏర్పడతాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఐరన్ రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. కణాలకు ఆక్సిజన్‌ను అందించి.. కళ్ల చుట్టూ ఉన్న చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది. పప్పులు, బెల్లం, వివిధ కూరగాయలు, పండ్లలో ఐరన్ అధికంగా ఉంటుంది.

పటిక బెల్లం ఆరోగ్య ప్రయోజనాలు



పటిక బెల్లం నీటిలో క్రిమినాశక, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఈ పటిక బెల్లం నీటిని తాగితే ఏమి జరుగుతుందో తెలుసుకుందాము. శరీరంలోని అంతర్గత లేదా బాహ్య రక్తస్రావాన్ని తగ్గించడానికి పటిక నీరు చాలా ఉపయోగపడుతుంది. దగ్గు, శ్లేష్మం లేదా కఫం వున్నవారు ఈ నీటిని తాగితే ఉపశమనం కలుగుతుంది.

పటిక నీరు అన్ని రకాల ఇన్ఫెక్షన్లను, శారీరక మంటను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. పటిక నీరు శరీరం నుండి వ్యర్థాలను తొలగించడం ద్వారా డిటాక్స్ ప్రక్రియను ప్రారంభిస్తుంది. పటిక నీరు సరైన మోతాదులో తాగడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. పటికను తీసుకోవడం వల్ల మలబద్ధకం, ఎసిడిటీ, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. పటిక బెల్లం తీసుకుంటే రక్తహీనత సమస్య తగ్గి, హిమోగ్లోబిన్ కౌంట్‌ను పెంచడంలో సహాయపడుతుంది.

ప్లాస్టిక్స్ నిషేధిదాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్వచ్ఛ భారత్ లో భాగంగా దేశంలో అన్ని జలాశయాలను శుభ్రం చేయాలనీ ఎన్.సి.సి. కంకణం కట్టుకుంది. అందులో భాగంగా 2 ఆంధ్ర బాలికల బెటలియన్ గ్రూప్ కి చెందిన మన ఎస్.ఎఫ్.ఎస్. పాఠశాల విద్యార్థులు సుమారు 100 cadets పునీత్ సాగర్ అభియాన్ లో పాల్గొని విశాఖ తీరాన ఆర్.కె.బీచ్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి ప్లాస్టిక్ వాడకం ఆపేద్దాం -భూమిని కాపాడుదాం నాటక రూపంలో ప్లాస్టిక్ వాడకూడదన్న అవగాహన ప్రజలలో కల్పించారు. తరువాత ఎస్.ఎఫ్.ఎస్. పాఠశాల (సీతమ్మధార) పరిసర ప్రాంతాలలో స్వచ్ఛ పక్వాడ అనే పేరుతో శుభ్రం చేసారు. ఎన్.సి.సి. బాలికలు ప్రతి దానిలో ఇంత ఉత్సాహంగా పాల్గొనడానికి రెహరెండ్. ఫాదర్ పి. మనోజ్ కుమార్ ప్రోత్సాహంతో ఎస్.ఎఫ్.ఎస్. పాఠశాల అసోసియేషన్ ఎన్.సి.సి. ఆఫీసర్ అచ్చి వరలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది.

విశ్వశాంతి జ్యోతిర్మయి ప్రభువులు ఆశ్రమాన్ని అభివృద్ధి చేయాలని అనకాపల్లి ఎంపిటీ పినిశి పిత్రీం ఇబ్బనీ ఆశ్రమ సభ్యులు

చోడవరం, (విశాఖ సమాచారమ్): బుచ్చయ్యపేట మండలం కోమలపూడి పంచాయతీ చివర అమరపురి లో ఉన్న విశ్వశాంతి జ్యోతిర్మయి ప్రభువులు ఆశ్రమాన్ని అభివృద్ధి చేయాలని విశాఖ డైరీ డైరెక్టర్ గేదల సత్యనారాయణ ఆధ్వర్యంలో అనకాపల్లి ఎంపీ బీ. ఏ సత్యవతిని కలిసిఆదివారం వినతి పత్రం అందించారు. ఈ విషయంపై ఎంపీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం సభ్యులు,మండల వైసిపి పార్టీ అధ్యక్షులు అచ్చంనాయుడు, పెదపూడి ఎంపీటీసీ రాము, తదితరులు పాల్గొన్నారు.

పసుపు కుంకుమ అలంకరణలో దర్శన మిచ్చిన స్వయం భూ వినాయకుడు

చోడవరం, (విశాఖ సమాచారమ్): గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చోడవరంలో స్వయంభు విగ్నేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాలలో 8వ రోజైన సోమవారం స్వామివారు పసుపు కుంకుమ అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు.

కళాభారతి దగ్గర మంగాపురం కాలనీ తారా మసీద్ మొదటి గురువుగారు హాజీ సిలర్ పుట్టినరోజు సందర్భంగా తార యూత్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్"మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది.

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)

శ్రీధరణి కేంద్రీయ విద్యాలయం పనులు ప్రారంభం. ఎంపీ డాక్టర్ సత్యవతి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లిలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు పరిపాలన ఉత్తర్వులు మంజూరు అయ్యాయని అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి.వి. సత్యవతమ్మస్థానిక వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అనకాపల్లిలో సుందరయ్య పేట గ్రామంలో కేంద్రీయ విద్యాలయానికి స్థలం ఏర్పాటు చేయడం జరిగిందని, కేంద్రీయ విద్యాలయ భవనం యొక్క ప్లానింగ్ లు సిద్ధమయ్యాయని త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలియజేశారు. అనకాపల్లికి కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా గురుపూజోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక గాయత్రి విద్యా పరిషత్ కాలేజ్ ఎంవిపి కాలనీ ప్రాంగణంలో కూచిపూడి కళాక్షేత్ర ఆధ్వర్యంలో గురుపూజోత్సవం కార్యక్రమానికి జరిగినది ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విజయనిర్మన్ కంపెనీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సురపనేని విజయ్ కుమార్ మరియు విశాఖ మ్యూజిక్ అకాడమీ జనరల్ సెక్రెటరీ ఎమ్మెస్ శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కూచిపూడి కళాక్షేత్ర ప్రిన్సిపాల్ గురు హరి రామమూర్తికి విద్యార్థులచే పాదపూజ, నృత్య ప్రదర్శనలు జరిగినవి తదనంతరం గురు హరే రామమూర్తి యొక్క షష్టిపూర్తి

కార్యక్రమంలో భాగంగా వారి సతీమణి ఎన్ ఎన్ వి సత్యభాను గారితో షష్టిపూర్తి మహోత్సవం విద్యార్థులు తల్లిదండ్రులు ఘనంగా పెళ్లిని తలపించే విధంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో విద్యార్థుల నుండి కుమారి మంజూష కుమారి సింధుజ లావణ్య రాగ కళ్యాణి గాయత్రి పేరెంట్స్ తరఫునుండి శైలజ, లావణ్య, శుభా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు హెచ్ ఆర్ కన్నం వెంకటరమణారావు గారు పర్యవేక్షణలో జరిగినది.

ఆదర్శాల అధ్యయనమే తత్త్వశాస్త్రం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వకళాపరిషత్, ఫిలాసఫీ & రెలిజియస్ స్టడీస్ ఆధ్యర్యంలో పద్మ విభూషణ్ ఆచార్య కె సచ్చిదానంద మూర్తి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ముందుగా ఆచార్య కె సచ్చిదానందమూర్తి విగ్రహానికి రిజిస్ట్రార్ అచార్య వి కృష్ణమోహన్ , ప్రిన్సిపాల్ ఆచార్య ఏ నరసింహారావు, ఆచార్యులు, విద్యార్థులు పూలమాలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో ఫిలాసఫీ & రెలిజియస్ స్టడీస్ శాఖాధిపతి ఆచార్య వానపల్లి వెంకట్రావు అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్,విశిష్ట అతిథిగా ఆర్ట్స్ & కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ నరసింహారావు ప్రధాన వక్తలుగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ మాజీ వైస్ చాన్సలర్ ఆచార్య పి జాన్జి విక్టర్, సీనియర్ ఆచార్యులు యం. వి. కృష్ణయ్య, ఐసిపిఆర్ సీనియర్ ఫెలో ఆచార్య కె రెమీరజని హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్ మాట్లాడుతూ ఆదర్శాల అధ్యయనమే తత్త్వశాస్త్రమని, భారతదేశ తత్త్వదర్శనాన్ని ప్రపంచానికి తెలియజేసిన గొప్ప దార్శనికుడు సచ్చిదానందమూర్తి అని కొనియాడారు. వేదాంత సాహిత్యాన్ని,తత్త్వ శ్లోనాన్ని ఔపోసన పట్టిన సచ్చిదానందమూర్తి ప్రతి అంశాన్ని విమర్శనాత్మక, పరిశోధనాత్మక దృష్టితో భారతీయ తాత్త్విక చింతనను నలుదిశలా విస్తరించారన్నారు.భారతీయ తత్త్వ దర్శనానికి చుక్కానిపలె నిలిచి నవ్యక్తి సచ్చానందమూర్తిని అటువంటి వ్యక్తి ఆంధ్రవిశ్వకళాపరిషత్ లో పని చేయటం మనందరి అదృష్ట మన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆర్ట్స్ & కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ నరసింహారావు మాట్లాడుతూ సచ్చిదానందమూర్తి బహుభాషలు నేర్చుకొని ఆయా భాషలలోని తత్త్వగ్రంథాలను చదివి వాటిపై సాధికారికమైన పట్టు సాధించారని తెలియజేసారు.ఫిలాసఫీ & రిలిజియస్ స్టడీస్ విభాగం ఇప్పటివరకు నలుగురు ఆచార్యులు వైస్ చాన్సలర్ గా నియమించబడ్డారంటే ఈ విభాగం యొక్క సామర్థ్యత ఏ పాటిదో అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా బూసి వెంకటస్వామి, యోగాచార్యులు ఆచార్య కె రమేష్ బాబు ,ఆచార్య బి రవిబాబు,ఆచార్య జి వీరరాజు, డా దాక్షాయణి,డా అప్పల కొండయ్య, యస్ వీరకుమార్ ,యస్వీ సత్యనారాయణ,డా యం ప్రసాదరావు, డా.బి. పి.యస్ కళ్యాణి, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్తర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

84 వార్డులో 40 లక్షలుతో నాలుగు మినీ వాటర్ ట్యాంకులు మంజూరు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీఅనకాపల్లి జోన్ 84 వ వార్డు విలీన గ్రామాల్లో నీటి ఎద్దడి ఎక్కువగా ఉండటం గుర్తించి సంబంధిత అధికారులు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని వార్డ్ కార్పొరేటర్ మాధం శెట్టి చిన్నతల్లి తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, కొప్పాక బిసి కాలనీ, సిరసపల్లి, కే,ఎన్,ఆర్ పేట, పాత్రు కాలనీలో, ఒక్కొక్క ప్రాంతానికి 10 లక్షల రూపాయలు వంతున జీవీఎంసీ నిధులు లక్షల రూపాయలు మంజూరై య్యాయని,ఈ నిధులతో బోరు ఏర్పాటు చేసి తద్వారా మినీ వాటర్ ట్యాంకులు నిర్మించి,ట్యాంకు నుండి పైపులైన్లు కుళాయిలు ఏర్పాటు చేయడం జరుగుతుందని చిన్న తల్లి తెలియజేశారు

పరివర్తన ఏకాదశి,వామన జయంతి సందర్భంగా హోమం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): " సమరసతా సేవా ఫౌండేషన్" ఆధ్వర్యంలో నియోజకవర్గములో గల రాంబిల్లి మండల కమిటీ పెద్దలు సహకారంతో సోమవారం నాడు కొత్తపేట దుర్గమ్మ ఆలయం వద్ద పరమ పవిత్రమైన "పరివర్తన" ఏకాదశి వామన జయంతి ప్రత్యేక పూజ, లక్ష్మీ గణపతి హోమం నిర్వహించినట్లు ఎస్ ఎస్ ఎఫ్ సబ్ డివిజన్ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాద్రపద శుద్ధ ఏకాదశిని పరివర్తన ఏకాదశి అంటారని,శ్రీ మహావిష్ణువు ఆషాఢ శుద్ధ ఏకాదశి నుండి కార్తీక శుద్ధ ఏకాదశి వరకు యోగనిద్రలో ఉండటం ఈ పరివర్తన ఏకాదశినాడు ఒక వైపుకి తిరగటం జరుగుతుందని,అలాగే శ్రీ విష్ణుమూర్తి అవతారాలలో ఒకటైన వామనుని జయంతి కూడా అటువంటి పవిత్రమైన దినాన్ని పురస్కరించుకుని మండలంలో 10 గ్రామాల నుండి 22 జంటలు దంపతులు హోమంలో పాల్గొన్నారని ఆయన అన్నారు.అనంతరం స్వధర్మం ఆచరించిన దంపతులకు నూతన వస్త్రాలు , రుద్రాక్షలు అందించటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ ప్రాంత సహ కార్యవాహకులు యుగంధర్,ఎస్ ఎస్ ఎఫ్ ఉత్తరాంధ్ర కన్వీనర్ గరిమెళ్ళ రాధాకృష్ణ,జిల్లా ధర్మ ప్రచారకులు నక్క సత్యన్నారాయణ, మహిళా ప్రముఖ్ పోతు రంగారావు, సబ్ డివిజన్ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు,మండల కన్వీనర్ సూరాడ నూకరాజు కో కన్వీనర్ చింతకాయల గగన్ కుమార్,చింతకాయల రాజు, ధర్మాన వరహా గోవిందరెడ్డి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పరవాడ బీసీ కాలనీ వినాయకుని దర్శనం చేసుకున్న ఎంపీపీ పైల

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ బి.సి కాలనీ లో ఉప సర్పంచ్ బండారు రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ గణేష్ యూత్ సమక్షంలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు స్వామి వారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు తనయుడు పైల అప్పలనాయుడు (సాయి) జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు , పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ చల్ల కనకరావు, వైసిసిపి నాయకులు బొద్దపు చిన్నారావు, పైల పైడం నాయుడు, గణేష్ యూత్ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఈ బోనంగిలో భారీ అన్న సమారాధన

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ఈ బోనంగి గ్రామంలో శ్రీ వరసిద్ధి వినాయకుని అనుపోత్సవంలో భాగంగా భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు.. పిల్లలకు ,మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమములో బుగిడి రామ గోవిందరావు, చందక గోవిందరాజు, మేడిశెట్టి అప్పారావు, బుగిడి రమణారావు,దాము రోతి నర్సింగరావు, గొల్లవిల్లి గంగరాజు, ఇరోతి రమేష్,పడాల వెంకటేష్, బుగిడి రామ ప్రభాకర్ రావు,కోమటి కరుణ్ కుమార్, కట్టుమూరి నూకరాజు, కోమటి శ్రీనివాసరావు, అట్టా నూకరాజు మరియు గోవింద్ యువసేన, పోలమాంబ యూత్ సభ్యులందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బండారు ఆధ్వర్యంలో టిడిపి జనసేన రిలే నిరాహార దీక్షలు

పరవాడ, (విశాఖ సమాచారమ్): మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిషేధించాలని కోరుతూ మండల కేంద్రమైన పరవాడ సినిమా హాల్ జంక్షన్ లో మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకి రిలే నిరాహారదీక్షలు చేపట్టనున్నట్లు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు నియ్యరు చిన్న ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండల తెలుగుదేశం ,జనసేన పార్టీ నాయుకులు, కార్యకర్తలు, యువకులు,మహిళలు, అనుబంధ సంఘాలు నాయుకులు పెద్ద ఎత్తున తరలి రావాలని చిన్న కోరారు.

మాడుగల లో భారీ వర్షం

చోడవరం, (విశాఖ సమాచారమ్): మాడుగుల నియోజకవర్గ వ్యాప్తంగా పలుచోట్ల భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో వర్షం కురవగా, కొన్ని చోట్ల పిడుగులు పడ్డాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. రహదారి గోతుల్లో వర్షపు నీరు నిలిచింది. భారీ వర్షానికి జనజీవనం స్తంభించిపోయింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

అలరించిన నృత్య ప్రదర్శన

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణ ప్రాంగణంలో అమృత శ్రీ వర్షిణి డాన్స్ స్కూల్ విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన అలరించింది . విజయ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వేయి నామాల వాడ ,సిద్ధి వినాయక హిమగిరి తనయ అంటూ సౌమ్య నృత్య దర్శకత్వంలో హాసిని ,వైభవ్ ,ఇషిత తదితరులు చక్కగా అభినయించారు.

శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఆచార్య దేవోభవ అనే అంశంపై వ్యాసరచన పోటీలు

చోడవరం, (విశాఖ సమాచారమ్): శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆచార్య దేవో భవ కార్యక్రమంలో భాగంగా సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఆర్ సి ఎం బాలికోన్నత పాఠశాలలో ఆచార్య దేవోభవ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 50 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బాబు కోసం నేను కూడా నినాదంతో టీడీపీ నిరసనలు

చోడవరం, (విశాఖ సమాచారమ్): రాచికమతం మండల పరిధిలోని స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో జైలుకెళ్లిన నారా చంద్ర బాబు నాయుడుకు మద్దతుగా టీడీపీ నేతలు, కార్యకర్తలు వివిధ రూపాల్లో తమ నిరసనలు కొనసాగిస్తున్నారు.చోడవరం నియోజవర్గం వ్యాప్తంగా 'బాబు కోసం నేను కూడా' నినాదంతో టీడీపీ నిరసనలు చేపట్టింది.బత్తులతాతయ్య బాబు ఆధ్వర్యంలో కార్యకర్తలు కొత్తకోట గ్రామం వద్ద నిరసనకు దిగగా మరికొంత మంది కార్యకర్తలు టిడిపి కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.

శ్రీ దేమ్ముని గుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా అర్జనలు హెూమాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రసిద్ధి చెందిన దేవుని గుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము లో సొమవారం పవిత్రోత్సవాలలో భాగంగా ఆలయ మండపంలో అర్చన,విశేష హెూమములు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. ఆలయ చైర్మన్ సకలా రాజ్యలక్ష్మి గోవిందరావు, ఆలయ ఈవో కీర్తి ఆదినారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు పులకండం గిరిబాబు, పులఖండం ప్రసాద్, ఆధ్వర్యంలో అర్చక బృందం నిర్వహించారు.

ఏకాదశి సందర్భంగాస్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం బిల్వ అర్చన

చోడవరం, (విశాఖ సమాచారమ్): గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మాడుగుల మూడు రోడ్లు జంక్షన్లో జరుగుతున్న శ్రీ బాల వినాయక నవరాత్రి మహెూత్సవాలలో ఏకాదశి పురస్కరించుకుని సొమవారం స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం లక్ష బిల్వఅర్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకుడు పట్టినవు శ్రీనివాస్ ఆధ్వర్యంలో 20 మంది గణపతి స్వాములు సహ అర్చనతో కార్యక్రమం ఘనంగా జరిగింది. అనేకమంది భక్తులు కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

12వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో 12వ వార్డులో సొమవారం ఉదయం మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కొత్తపేట,మిలటరీ కాలనీ, చాకలి పేట, శివాలయం వీధులను సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా అనంతరం ఆమె అక్కడున్న అధికారులతో మాట్లాడుతూ కాలనీ పరిసర ప్రాంతాల్లో ఉన్న డ్రైనేజిలలో పూడుకుపోయిన సిల్టు తొలగించే పనులను చేపట్టి, యన్రాధి కాలువలో దోమల లార్వా ఉత్పత్తి నియంత్రించేందుకు ఆయిల్ బాల్స్ ను వేయాలని సూచించారు. అదే విధంగా రోడ్డుకిరువైపులా గల మట్టి దిబ్బలను,తుప్పలను తొలగించాలని ఆదేశించారు.రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సాధ్యాసాధ్యాలు పరిశీలించి బడ్జెట్ కేటాయింపు చేసి యన్రాధి కాలువలో సిల్టు తొలగించడానికి చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావు, టిపిఓ శ్రీలక్ష్మి,శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, వైసిపి సీనియర్ నాయకులు పిల్లా త్రినాథ్(డాక్టర్), సచివాలయ సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత కాలవ్యవధిలోగా వినతులు పరిష్కరించాలి

విజయనగరం: జగనన్నకు చెబుదాం లో ఆయా ప్రభుత్వ శాఖలకు వచ్చిన వినతులను నిర్ణీత కాలవ్యవధిలోగా, అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సొమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వినతుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. వినతులు స్వీకరించినప్పటి నుంచి కింది స్థాయి సిబ్బంది ఆయా వినతులను ఏవిధంగా పరిష్కరిస్తున్నారు, ఆయా అర్జీదారుల కోరిన విధంగా అర్జీ పరిష్కారం అవుతున్నదీ లేనిదీ పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, మండల ప్రత్యేకాధికారులు తమ పరిధిలో వచ్చిన వినతుల పరిష్కారంపై నివేదికలను అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. రీ ఓపెన్ అయిన కేస్ లను కూడా నిర్దేశిత గడువులోగా పరిశారం అయ్యేలా చూడాలన్నారు. లాగిన్ లో ఇంకా చూడవలసిన వాటి సంఖ్య తగ్గాలని, ప్రతి రోజు అధికారులు స్పందన లాగిన్ లో చూడాలని ఆదేశించారు. పరిష్కారం అయిన వినతుల నుండి సంతృప్తి నివేదిక తీసుకోవడం తో పాటు అర్జీ దారు ఇంటికి వెళ్లి ఈ కే వై సి కూడా చేయాలని తెలిపారు. వచ్చే సొమవారానికి పరిష్కారం అయిన వినతుల విజయ గాథలను తయారు చేసి ప్రెజెంటేషన్ ఇవ్వాలని అన్నారు.

సొమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం లో వినతులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తో పాటు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్.డి.ఓ. ఎం.వి.సూర్యకళ, డిప్యూటీ కలెక్టర్లు పద్మలత, సూర్యనారాయణ, సుదర్శన దొర తదితరులు స్వీకరించారు. ఈ వారం అత్యధికంగా 244 వినతులు అందాయి. రెవిన్యూ శాఖకు సంబంధించి 150 వినతులు అందగా, డి.ఆర్.డి.ఎ కు 20, వైద్య శాఖ కు 7, గ్రామ, వార్డు సచివాలయాలకు 20, జిల్లా పంచాయతి అధికారి కి 13, మున్సిపల్ శాఖకు 14, హౌసింగ్ కు 15, విద్యుత శాఖ కు 5 చొప్పున వినతులు అందాయి.

చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలని శారదా నది నుండి నీళ్ళు తెచ్చి శివుడికి అభిషేకం చేసిన మహిళలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): 2024 ఎన్నికలలో సైకో జగన్ రెడ్డి భూస్థాపితం ఖాయం అని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ విమర్శించారు. సొమవారం టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్సును నిరసిస్తూ అలాగే బాబు క్షేమంగా తిరిగి రావాలని కోరుతూ కశింకోట మండలం, పేరాంటాల పాలెం గ్రామంలో పెద్ద సంఖ్యలో మహిళలు శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శారద నది నుండీ బిందెలతో నీళ్ళు తెచ్చి శివుడికి అభిషేకం చేశారు.పరమ శివుడి అనుగ్రహంతో బాబు క్షేమంగా తిరిగి రావాలని పూజలూ చేశారు.సైకో పొవాలి - సైకిల్ రావాలనీ, మంచోడు జైలుకి- చెడ్డోడ్డు బయట అంటూ మహిళ నినాదాలు చేశారు. అనంతరం మాజీ శాసనసభ్యుడు పీలా స్వామీ వారికి పంచామృతాలతో అభిషేకం చేశారు. రాష్ట్రంలో సైకో జగన్ రెడ్డి నిరంకుశ పాలన సాగుతోందని, ఇంకో 6నెలలో రాష్ట్ర ప్రజలకు విముక్తి కలుగుతుందని అన్నారు. ఈ సంధర్భంగా గంగా దేవికి జలహారతి ఇచ్చారు. కల్లీ లిక్కర్ లో జగన్ రెడ్డి 40వేల కోట్లు దోచుకున్నాడు అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వమే కల్తీ మద్యం అమ్ముతుంటే ప్రజల ప్రాణాలకు రక్షణ లేదని ఆరోపించారు.జగన్ రెడ్డి వలన రాష్ట్రం అభివృద్ధిలో ఇంకో 20సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాయల మురళి, ఉగ్గిన రమణ మూర్తి, గొంతిన శ్రీనివాసరావు, పెంటకోట రాము,బుద్ధి రెడ్డి గంగయ్య, ఎంపిటీసి బుద్ధిరెడ్డి అప్పుడు, యువత అధ్యక్షుడు సిద్ధి రెడ్డి సూర్యనారాయణ, కలగా సోమేశ్వర రావు, బుద్ధిరెడ్డి రామరావు, కాండ్రేగుల సతీశ్ కుమార్,తిర్రి చిరంజీవి,మాజీ ఎంపిటీసీ బాబురావు, చెబోలు సూరిబాబు,గొంతిన ప్రసాద్, బంధారు రామరావు,కేమిశెట్టి గోవింద, లింగేశ్వరరావు, మండపాక నాగేష్, బంధారు వెంకటేష్, ప్రసాద్, గంగా శ్రీను, బద్ధి గోవింద, దత్తాత్రయ, సురేశ్, మాజీ ఎంపీటీసీ సాంబమూర్తి,నైనంశెట్టి రమణ రావు, ఉల్లింగల రమేష్,షేక్ బాబర్, వెంకట లక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.

జిపిఎస్ పింఛన్ విధానంపై ప్రభుత్వం పునరాలోచించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం అమల్లోకి తీసుకు రావడానికి ప్రయత్నిస్తున్న జిపిఎస్ పింఛన్ విధానంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని మాజీ ఎమ్మెల్సీ, పిఆర్టియు రాష్ట్ర నేత గాదే శ్రీనివాసులు నాయుడు కోరారు. అనకాపల్లిలో ఆదివారం జరిగిన పిఆర్టియు జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సిపిఎస్ పింఛన్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలన్నదే పి ఆర్ టి యు ధ్యేయం అన్నారు. ప్రభుత్వం దీన్ని రద్దు చేసి జిపిఎస్ విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చిందన్నారు. జిపిఎస్ పెంచిన పథకాన్ని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులంతా సామూహికంగా ముక్తకంఠంతో తిరస్కరిస్తున్నారన్నారు. జిపిఎస్ అమలు చర్చలల్లో భాగంగా తాము కూడా ఏపీ సిపిఎస్ఈఏ సంఘంతోనే మాట్లాడి, తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. సమస్య పరిష్కారం కోసమే ప్రత్యేకంగా ఏర్పాటైన ఏ పి సి పి ఎస్ ఈ ఏ సంఘాన్ని కాకుండా ఇతరులతో మాట్లాడి నిర్ణయం తీసుకోవడం వలన ప్రయోజనం ఉండదని కూడా తెలియజేశామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఏపీసీపీఎస్ఈఏ సంఘంతోనే ప్రధానంగా చర్చించాలని ఆయన కోరారు. ఏపీ సీపీఎస్ఈఏ తీసుకునే అన్ని నిర్ణయాలు, పోరాటాలకు పిఆర్టియు మద్దతు ఉంటుందన్నారు. అలాగే ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ పిఆర్టియు సంఘం తరపున సంఘ ప్రతినిధులు ప్రత్యేకంగా రాష్ట్రంలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలను కోరి స్వయంగా కలిసి వినపత్రాల సమర్పించాలని నిర్ణయించామన్నారు. పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుల సంక్షేమానికి కట్టుబడి, ఎప్పటికప్పుడు సమస్యలను ప్రభుత్వం అధికారం దృష్టికి తీసుకు వెళ్తోందన్నారు. అప్డేట్ లో ఉపాధ్యాయులను ఇన్పుక్షన్ చేయడం, పాఠశాలలను తనిఖీ చేసే విధానాన్ని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే ప్రభుత్వం, మంత్రి, ఉన్నతాధికారుల దృష్టి తీసుకు వెళ్ళామన్నారు. ఈ విధానాన్ని రద్దు చేయాలని పిఆర్టియు డిమాండ్ చేస్తూందన్నారు. పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు డి గోపీనాథ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి

వేద మంత్రోచ్చారణల నడుమ వైభవంగా లక్ష గరిక పూజ

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): గణపతి నవరాత్రులలో భాగంగా యలమంచిలి మున్సిపాలిటీ పెదపల్ల గ్రామంలో శ్రీ జయ గణేష్ స్వామి వారి సన్నిధిలో పురోహితులు సోమేశ్వర శర్మ,సునీల్ శర్మ వేద మంత్రోచ్చారణ నడుమ, గురు స్వామి కృష్ణ,శ్రీ జయ గణేష్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ సిద్ధి వినాయక మాలను ధరించిన సుమారు 200మందితో భక్తులతో అంగరంగ వైభవంగా స్వామి వారికి లక్ష గరిక పూజ,గోపూజ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తులు తాకిడి,గణేష్ మహారాజ్ కి జై అనే నినాదాలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు శ్రీ జయ గణేష్ ఆలయ కమిటీ సభ్యులు దారి గణేష్,బొద్దపు కృష్ణ,పందల సూరిబాబు,శేషు, నానాజి లంతా కలిసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

చంద్రబాబునాయుడు జైలునుండి త్వరగా రావాలని శివాలయంలో హెూమాలు

చోడవరం, (విశాఖ సమాచారమ్): మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జైలు నుండి త్వరగా విడుదల కావాలని శత్రు బాధల నుండి విముక్తి కలగాలని కోరుతూ ఆదివారం చోడవరం మండలం గవరవరం శివాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు, ఏ. పి. బ్రాహ్మణ కార్పొరేషన్ ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ కో ఆర్డినేటర్ కొమ్మనమంచి నరసింహ మూర్తి హెూమాది కార్యక్రమాలు నిర్వహించారు.

సీనియర్ జర్నలిస్టు కెవి శర్మకు జాతీయ హిందీ సేవా అవార్డు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):కోట (రాజస్థాన్) లో హిందీ దినోత్స వం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విశాఖపట్నం నివాసి కెవి శర్మ జాతీయ హిందీ సేవా అవార్డు సర్టిఫికేట్‌తో సత్కరించారు.

రాజస్థాన్‌లోని కోటాలో ఘనంగా వేడుక నిర్వహించారు. హిందీ భాషకు విశేష కృషి చేసినందుకు శ్రీ శర్మకు ఈ గౌరవం లభించింది. సంగం అకాడమీ నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో హిందీని జాతీయ భాషగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. శర్మకు ఓం ప్రకాష్ లువ్వంషి ఈ గౌరవాన్ని అందించారు. దీనితో పాటు, శ్రీ శర్మ యొక్క ఉజ్జల భవిష్యత్తు కోసం శు భాకాంక్షలు కూడా అందించబడ్డాయి.

ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి పలువురు హిందీ ప్రేమికులు హాజరయ్యారు.

స్పందన దరఖాస్తులు పునరావృతం కారాదు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్పందనలో వచ్చే దరఖాస్తులు పునరావృతం కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సొమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. స్పందనలో సమర్పించిన అర్జీలకు స్పష్టమైన సమాధానం ఇచ్చినట్లయితే ఆ విషయంపై మరలా దరఖాస్తు చేసుకోరని చెప్పారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి అసిస్టెంట్ కలెక్టర్ బి స్మరణ రాజ్, డిఆర్ఓ బి.దయానిధి, డిఆర్ డిఎ పిడి లక్ష్మీపతి దరఖాస్తులు స్వీకరించారు. ఈరోజు జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమానికి 370 అర్జీలు వచ్చాయి.

నేక్ సంస్థ ద్వారా ఉచిత ఎలక్ట్రీషియన్ శిక్షణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): నేషనల్ అకాడమి ఆఫ్ కనస్ట్రక్షన్ (నేక్) ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిరుద్యోగ యువతకు ఉపాధి కొరకు ఎలక్ట్రీషియన్ కోర్సులో 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0' పథకం కింద ఎలక్ట్రీషియన్ కోర్స్ లో ఉచిత శిక్షణ, ఉపాధి నిమిత్తము నేరుగా దరఖాస్తులు కొరుతున్నట్లు నేక్ సహాయ సంచాలకులు రవికుమార్ తెలిపారు. అభ్యర్థులు 10 వ తరగతి పాసై 15 సం. నుండి 45 సం.ల వయసు కలవారే ఉండాలన్నారు. సుమారు 2 నెలలు శిక్షణా కాలం ఉంటుందని తెలిపారు. 60 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మాకవరపాలెం "నేక్" శిక్షణా కేంద్రంలో శిక్షణ, స్టైపనరీ ఉచితముగా అందజేయ బడుతుందన్నారు. శిక్షణ నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో వుంటుందని శిక్షణ పూర్తయిన తర్వాత సంబంధిత రంగంలో (ప్రైవేటు సెక్టారులలో) ఉపాధి కల్పించబడుననీ ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని వివరించారు.

ఆశక్తి గల అభ్యర్థులు 7780275922 లేదా 9394885164 ఫోన్ నెంబరు సంప్రదించాలన్నారు.

తార హిందూ ముస్లిం శ్రీ సిద్ధి వినాయక చవితి మహోత్సవాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ 22వ వార్డు లో మంగాపురం కాలనీ తారా మసీద్ దగ్గర తారా హిందూ ముస్లిం వరసిద్ధి వినాయక చవితి సందర్భంగా అన్న సంతర్పణ సందర్భంగా విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవిఎ సత్యనారాయణ సహకారంతో అన్నసంతర్పణ కార్యక్రమానికి 5 బియ్యం బస్తాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న 22వ వార్డు అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పీతల గోవింద్, తార హిందూ ముస్లిం పెద్దలు అయిన వెంకటేష్, దుర్గా, పండు, పుష్ప, రాజు, బాల్జి, కుదాభాష,మదీనా, చోటా, తాజుద్దీన్ మరియు మంగాపురం కాలనీ తార హిందూ ముస్లిం గ్రామస్తులు అందరూ కలిసి నిర్వహించారు.

వినాయక చవితి ఉత్సవంలో 3000 మందికి అల్పాహారం పంపిణీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సోమవారం స్థానిక గవరపాలెం చిన రామస్వామి కోవెల వద్ద వినాయక చవితి సందర్భంగా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విల్లూరి అక్కయ్య గారి ఫిధిలోపెంటకోట చంద్ర రావు ఆధ్వర్యంలో 3000 మందికి అల్పాహారం ఏర్పాటు చేశారు. చినరామదేవాలయ పునర్ నిర్మాణ కమిటీ చైర్మన్ విల్లూరి పైదారావు చేతుల మీదుగా అల్పాహార కార్యక్రమము ప్రారంభించారు

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దాడి మోహన రాంబాబు విల్లూరి బాబు ప్రసాద్ పెంటకోట గోవింద దాడి దేవా పిల్లా సుబ్రమణ్యం విల్లూరి బుల్లిబాబు భీమర శెట్టి రాముడు కాండ్రేగుల బుజ్జఅధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ప్రణాళికాయుతంగా పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ జిల్లాలో పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ ప్రక్రియ భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రణాళికాయుతంగా చేపడుతున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కోర్టుహాల్లో జాయింట్ కలెక్టర్ ఇలక్కియ.. డీఆర్వో కె.త్రిలక్రెడ్డి, ఆఆర్వోలు, ఏఆఆర్వోలతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024, పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ తదితరాలపై చర్చించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ మాట్లాడుతూ ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024 ప్రక్రియను అత్యంత జవాబుదారీతనంతో, పారదర్శకంగా చేపట్టే క్రమంలో ప్రతివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పోలింగ్ స్టేషన్ల పేరు మార్పు, స్థలం మార్పు, కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు తదితరాలపై ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారుల (ఈఆర్వో) నుంచి వచ్చిన ప్రతిపాదనలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసి.. అభ్యంతరాలు, సలహాలు, సూచనలు కోరినట్లు తెలిపారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి అందిన అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకొని కొత్తగా ప్రతిపాదనలు రూపొందించినట్లు వివరించారు. ప్రస్తుతం జిల్లాలో 1,634 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని.. కొత్తగా మరో మూడు పోలింగ్ స్టేషన్లను జతచేస్తూ ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు. అదే విధంగా స్థల మార్పునకు సంబంధించి 170, పేరు మార్పునకు సంబంధించి 300 ప్రతిపాదనలను రూపొందించినట్లు వెల్లడించారు. ఈ ప్రతిపాదనలను ముఖ్య ఎన్నికల అధికారికి పంపనున్నట్లు జాయింట్ కలెక్టర్ ఇలక్కియ తెలిపారు. సమావేశంలో ఆర్.వెంకటేశ్వరరావు (వైఎస్ఆర్ కాంగ్రెస్), సీహెచ్ రమేష్ బాబు (భాజపా), గదులు సాయి బాబా (టీడీపీ), కె.వీరబాబు (సీపీఎం), ఎస్.అప్పారావు (బీఎస్పీ), ఎన్.శివ (ఆమ్ ఆద్మీ పార్టీ)లతో పాటు కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్వీవీ సత్యనారాయణ, జె.సీతారామారావు, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్వీఎస్ సుబ్బలక్ష్మి, కుడా వైస్ చైర్మన్ సుబ్బారావు, కేఎస్ఈజెడ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.మనోరమ, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసిస్టుల సేవలు అభినందనీయం : రత్నాకర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కొవిడ్ సమయంలో ఫార్మసిస్టులు అందించిన సేవలు అభినందనీయమని అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీకులు దాడి రత్నాకర్ అన్నారు. మండలంలోని. బి.ఆర్.టి. కాలనీ రామాలయం దగ్గర సోమవారం గ్రామ పెద్దలు, పలంటీర్లు, ప్రజల ఆధ్వర్యంలో అనకాపల్లికి చెందిన సత్యదేవ్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా వైద్యం, కంటి వైద్య శిబిరం, రక్తదాన శిబిరం ఏర్పాటైంది. రత్నాకర్ మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం సందర్భంగా ప్రతియేటా క్రమం తప్పకుండా బీఆర్టీ కాలనీలో ఇదే రోజున ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఫార్మసిస్టులంటే ఔషధ నిపుణులని, అత్యవసర సమయంలో ఏ చిన్న సమస్య వచ్చినా రోగులు ముందుగా మందులు షాపులో ఫార్మసిస్టుల దగ్గరకు వెళ్లి మందులు తీసుకుంటారని అన్నారు. కొవిడ్ సమయంలో ఫార్మసిస్టులు రోగులకు అత్యవసర సేవలు అందించారని అన్నారు. తమ విధుల్లో చాలా మంది కొవిడ్ బారిన పడి మరణించారని అన్నారు. 2009లో ఇస్తాంబుల్ ఫార్మసిస్టులంతా కలిసి ఒక ఫెడరేషన్ ఏర్పాటుచేసుకున్నారని, అలాగే మన దేశంలో కూడ ఇలాంటి ఫెడరేషన్నా ఏర్పడితే బాగుంటుందని భావించి సెప్టెంబరు 25న ఫార్మసిస్టుల దినోత్సవంగా జరుపుకుంటున్నారని చెప్పారు. ఇక్కడ ఏర్పాటుచేసిన వైద్య శిబిరానికి సాధారణ వ్యాధులు, కీళ్లవాతం, మధుమేహం, గుండె, ఎముకలు, దంతాలు, కళ్లకు సంబంధించిన వ్యాధులకు చెందిన వైద్యులు విచ్చేసి రోగులను పరీక్షిస్తారని తెలిపారు. కంటి రోగులకు పరీక్షలు చేసిన అనంతరం కళ్లతోడు అవసరమైన వారికి తన సొంత నిధులతో వాటిని అందిస్తానని చెప్పారు. విశాఖ మెడికవర్ ఆసుపత్రికి చెందిన వైద్యులు రోగులకు ఉచితంగా ఇసిజి, బిపి, సుగర్, క్యాన్సర్కు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. విచ్చేసిన రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అందించిన ఫార్మసిస్టు ప్రకాష్ ను అభినందించారు. ఈ శిబిరానికి గ్రామస్థులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి రోగులు ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వైస్ చైర్మన్ భీశెట్టి వెంకట సత్యవతి, మొల్లేటి శివాజి, బొడ్డపాటి చిన రాజారావు, దాడి రాము, మేడిశెట్టి సత్తిబాబు, శిలపరశెట్టి బాబీ, పీలా సంతోష్, భీశెట్టి తాతారావు, పాలిశెట్టి ఈశ్వరరావు, బుద్ధ మోహన్ రావు, దొడ్డి కృష్ణ. భగవాన్, చిన్న, బుద్ధ సత్యనారాయణ, దాడి రామకోటి, మారిశెట్టి రాము, ఓమాల కాశి, యింటి త్రినాథ్, నందవరపు కుమార్, రేబాక ఇంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహాగణపతి హోమం నిర్వహించిన కె.కె రాజు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీశ్రీశ్రీ విజయగణపతి వినాయక చవితి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయం పక్కన ఏర్పాటుచేసిన వినాయక మండపంలో సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు మహాగణపతి హోమం నిర్వహించారు.నియోజకవర్గం ప్రజలు సుఖక్షేమాగా ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు,స్థానిండీగ్ కమిటీ మెంబర్ కంటిపాము కామేశ్వరి, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు, సాడి పద్మారెడ్డి, అళ్ల లీలావతి, పి.ఉషశ్రీ, వి.ప్రసాద్,బర్కత అలి,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు,ఉత్తర కమిటీ సభ్యులు అళ్ల శివ గణేష్, అంబటి శైలేష్, రాజం రాజు,వార్డు అధ్యక్షులు నీలి రవి,గుజ్జు వెంకటరెడ్డి, పైడి రమణ,షేఖ్ జుబేర్, కె.పి.రత్నాకర్, దువ్వలపూడి శ్రీనివాసరావు, JCS మండల కన్వీనర్లు బలుసు జగదీష్,అమర్ రెడ్డి,మురళికృష్ణ రెడ్డి,రాష్ట్ర డైరెక్టర్లు నూకరాజు,పైడి శ్రీను,ప్రసాద్,కె.పి వెంకటలక్ష్మి, కోదూరి సుశీల, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు ,సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జివిఎంసిలో "డయల్ యువర్ మేయర్", "జగనన్న కు చెబుదాం" కార్యక్రమముల నిర్వహణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు డయల్ యువర్ మేయర్ కార్యక్రమంను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి నిర్వహించగా, ఫోన్ కాల్స్ ద్వారా 13 ఫిర్యాదులు వచ్చినవి. డయల్ యువర్ మేయర్ కార్యక్రమంలో ప్రధాన ఇంజినీరింగ్ విభాగమునకు 6, పట్టణ ప్రణాళిక విభాగమునకు 1, ప్రజారోగ్యానికి 2, యుసిడి కు 2, ఎడిసి-1, డి డి హెచ్-1, మొత్తము 13 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు.

జివిఎంసి ప్రధాన కార్యాలయంలో "జగనన్న కు చెబుదాం" కార్యక్రమంను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఉదయం 11.00 గంటల నుండి నిర్వహించారు.

"జగనన్న కు చెబుదాం" కార్యక్రమంలో స్వీకరించిన 96 ఫిర్యాదులు: "జగనన్న కు చెబుదాం" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు రెండవ జోనుకు 15, మూడవ జోనుకు 15, నాలుగవ జోనుకు 10, అయిదవ జోనుకు 24, ఆరవ జోనుకు 13, ఏడవ జోనుకు 3, ఎనిమిదవ జోనుకు 5, మెయిన్ ఆఫీసునకు 11, మొత్తము 96 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో పరిపాలనా అక్కౌంట్స్ విభాగానికి 3, రెవెన్యూకు 8, ప్రజారోగ్య విభాగానికి 8, టౌన్ ప్లానింగ్ కు 45, ఇంజినీరింగ్ కు 20, హెూర్టికల్చర్ కు 3, యుసిడికి 9 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ ఫిర్యాదులను 3 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మేయర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాస రావు, ఎస్.ఎస్.వర్మ, డాక్టర్ సన్యాసి రావు, ప్రధాన ఇంజినీర్ రవికృష్ణ రాజు, సిసిపి సునీత, సిఎంఓహెచ్ డాక్టర్ నరేష్ కుమార్, డిసిపి నరేంద్ర రెడ్డి, కార్యదర్శి పి.నల్లనయ్య, డిసి(రెవెన్యు) ఫణిరామ్, డిడి(హార్టికల్చర్) దామోదర రావు, ఎఫ్.ఎ. & ఎ.ఓ మల్లికాంబ, డిసిఓ చంద్రిక, సిఓ(యుసిడి) సూర్య కళ, పర్యవేక్షక ఇంజినీర్లు సత్యనారాయణ రాజు, వినయ్ కుమార్, కృష్ణారావు, రామ్మోహన్ రావు, శ్యాంసన్ రాజు, కెవిఎన్.రవి, డిఇఓ శ్రీనివాస రావు, డిసిపిలు, ఎసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలు సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ. మల్లికార్జున జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలు సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ. మల్లికార్జున జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలు సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాంకు వచ్చే అర్జీదారులు పరిష్కార విషయంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని పేర్కొన్నారు. అలాగే రీటేపెన్ అయిన అర్జీలు, సంతృప్తి చెందని దరఖాస్తులు,ఏ.పి పోర్టల్ లలో పెండింగ్ లో ఉన్న అర్జీలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందన్నారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ప్రజలకు సేవకులుగా భావించి, జవాబుదారీతనంతో పని చేయాలని సూచించారు. వచ్చిన అర్జీలు నిర్ణీత గడువులోగా పరిష్కరించ బడాలని ఆదేశించారు. ఏపి పోర్టల్ నందు పెండింగులో ఉన్న అర్జీలన్నింటిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు.

సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 269 విజ్ఞప్తులు అందాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ , జివిఎంసి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ "స్పందన" కార్యక్రమానికి 52 ఫిర్యాదులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా జిల్లా ఎస్పీ మురళీకృష్ణఆదేశాలు జారీ చేశారు.

సోమవారం పోలీసు స్పందన కార్యక్రమానికి 52 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి.

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ మురళి కృష్ణ నేరుగా ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఫిర్యాదు దారులుసమస్యలను ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా, ఎస్పీ సానుకూలంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. సమస్యలను సత్వరమే చట్టపరిధిలో పరిష్కరించాలని ఎస్పీ అధికారులకు సూచించారుఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (క్రైమ్) పి.సత్యనారాయణ రావు, ఎస్సై వెంకన్న పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు అధిక ప్రాధాన్యత ఇవ్వండి

విజయనగరం: ప్రజల వద్దకే వెళ్లి ఆరోగ్య సమస్యకు తెలుసుకొని క్షేత్ర స్థాయిలో వైద్య సేవలు అందించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి,ఎస్ అధికారులను ఆదేశించారు. వివిధ పనుల ప్రగతిపై స్థానిక కలెక్టరేట్ వీసీ హాలు నుంచి ఆమె ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆరోగ్య సురక్ష సర్వే, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేసియో, ప్రభుత్వ భవనాల నిర్మాణం, జగనన్నకు చెబుదాం, ఇతర కార్యక్రమాల అమలు, ప్రగతిపై ఆరా తీశారు. పలు అంశాలకు సంబంధించి మార్గ నిర్దేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పని చేయాలని, ఇంటింటికీ వెళ్లి సేకరించిన వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఇక్కడ నమోదు చేసే వివరాల ఆధారంగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని దాన్ని దృష్టిలో పెట్టుకొని సురక్ష సర్వే పక్కగా చేయాలని చెప్పారు.

గ్రాస్ ఎన్రోల్మెంట్ రేసియో చాలా నిజాయితీగా చేయాలని ఇక్కడ నమోదు చేసే వివరాల ఆధారంగా తదుపరి కార్యాచరణ ఉంటుంది కావున అందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సచివాలయం పరిధిలో జరిగే సర్వేను ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ పర్యవేక్షించాలని ఆదేశించారు. మధ్యలో చదువు ఆపేసిన విద్యార్థులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారిని బడి లేదా కాలేజీలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీఓలు తరచూ సచివాలయాలను సందర్శించి క్షేత్ర స్థాయిలో అందిస్తున్న సేవలను పర్యవేక్షించాలని సూచించారు. జిల్లా స్థాయి నుంచి ఇస్తున్న మార్గదర్శకాలను అందరూ తప్పక అనుసరించాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలని చెప్పారు.

జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలకు మరింత వేగవంతం చేయాలని సూచించారు. అర్హత ఉండి సొంత స్థలం కలిగిన వారికి నూతన గృహాలు మంజూరు చేయొచ్చని స్పష్టం చేశారు. అవకతవకలు జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. డిసెంబర్ నాటికి అన్ని ఇళ్లను పూర్తి చేయాలని.. మౌలిక సదుపాయాలు కల్పించి సామూహిక ప్రవేశాలకు సిద్ధంగా ఉండాలని సూచించారు.

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో నమోదు అవుతున్న వినతులపై సకాలంలో స్పందించాలని సంతృప్తికర రీతిలో పరిష్కారం చూపాలని సూచించారు. అందరూ మరింత భాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు.

గడప గడపలో గుర్తించిన సమస్యలకు ఇంకా చాలా చోట్ల పరిష్కారం చూపలేదు వాటన్నిటికీ వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు. పనులకు సంబంధించిన బిల్లులను సకాలంలో అప్లోడ్ చేయాలని చెప్పారు.

నిర్మాణ పనులు పూర్తి అయిన భవనాలను శుక్రవారంలోగా అప్పగించాలని ఆదేశించారు. మొదటి లెవెల్ స్లాబ్, సెకండ్ లెవెల్ స్లాబ్ లు వేసి అన్లైన్లో స్టేజ్ అప్డేట్ చేయాలని సూచించారు.

సమీక్షలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ప్రత్యేక ఉప కలెక్టర్లు సుదర్శన్ దొర, వెంకటేశ్వర రావు, పద్మలత, ఎఫ్.ఎస్.ఓ. నూకరాజు, అన్ని నియోజకవర్గాల స్పెషల్ ఆఫీసర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇతర సేవాసంస్థలతో కలిసి రోటరీ సేవలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఇప్పటివరకు రోటరీ ఇంటర్నేషనల్ తమకు తాముగా మాత్రమే ప్రజలకు వివిధ రకాల సేవలు అందిస్తోందని, ఇకపై ఇతర స్థానిక సేవా సంస్థలతో కూడా కలిసి పనిచేసేందుకు అంతర్జాతీయ నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసిందని రోటరీ 3210 జిల్లా గవర్నర్ రావూరి సుబ్బారావు (దత్త) తెలియజేశారు. ఆదివారం సాయంత్రం నగరంలోని రాక్‌డేల్ హోటల్‌లో రోటరీక్లబ్ గ్రేటర్ విశాఖ పబ్లిక్ ఇమేజ్ సెమినార్‌ను నిర్వహించింది. క్లబ్ కార్యదర్శి వర్మరాజు అతిథులను స్వాగతించగా ప్రెసిడెంట్ పి.నాగరాజు అందరిని సాదరంగా వేదికపైకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గవర్నర్ సుబ్బారావు మాట్లాడుతూ రోటరీ సేవలను మరింతగా విస్తరించి ఇంకా అనేక ప్రాంతాలలోని ప్రజలకు సేవలు అందించాలని రోటరీ ఇంటర్నేషనల్ నిర్ణయించిందని, ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో వివిధ రకాల సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సేవాసంస్థలతో కలిసి రోటరీ క్లబ్‌లు ఆయా ప్రాంతాలకు తమ సేవలు విస్తరింపచేయాలని పిలుపునిచ్చారు. విశాఖ నగరంలో 23 రోటరీ క్లబ్‌లు ఎంతో ఉత్సాహంగా వివిధ రకాలుగా సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నాయని, రాష్ట్రంలోనే రోటరీయన్లు అందరూ వీరిని అభినందిస్తున్నారని, వినూత్నమైన సేవలతో రోటరీయన్లు ప్రజల హృదయాలలో నిలవాలని ఆకాంక్షించారు.

కార్యక్రమానికి ప్రత్యేకవక్తగా హాజరైన ప్రొఫెసర్ అయ్యగారి ప్రసన్నకుమార్ రోటరీయన్లను ఉత్సాహపరిచేలా అనేక అంశాలపై అనర్గళంగా ప్రసంగించారు. ఎన్నో దేశాలు స్వాతంత్ర్యం సిద్ధించక ముందే రోటరీ సేవాసంస్థ ఆవిర్భవించిందని, ప్రపంచ యుద్ధాలలోనూ, అనేక విపత్తులు, వ్యాధుల విస్తరణ సమయంలోనూ, రోటరీయన్లు ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు సేవలందించి చిరస్థాయిగా నిలిచారని, ఈ సంస్థను ప్రజలు పూర్తిగా అర్థం చేసుకొని వీరితో కలిసి సేవా కార్యక్రమాలు నిర్వహించేలా రోటరీ ఇమేజ్ మెరుగుపడాలని కోరారు. సభ్యులు మాత్రమే తమకు తాముగా ఇంతవరకు సేవలు చేస్తున్నారని, వీరితో కలిసి వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొనేందుకు విద్యార్థులు, యువతీ యువకులు, ప్రభుత్వ ఉద్యోగులు, వృత్తి నిపుణులు ఎంతో మంది ఆసక్తికరంగా ఎదురు చూస్తున్నారని వారికి స్నేహహస్తం అందించాలని కోరారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం పరీక్షా విభాగం డీన్ మరియు జర్నలిజం ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి మరొక ప్రత్యేక అతిథిగా హాజరై వివిధ దేశాలలో నూతనంగా ప్రజలు అనుసరిస్తున్న కొన్ని కొత్త విప్లవాత్మక కార్యక్రమాలను వివరించారు. చైనాలో తల్లిదండ్రులకు దూరంగా జీవిస్తున్న పిల్లలు ప్రతీ ఆదివారం ఉదయం 9 గంటలకు విధిగా తమ తల్లిదండ్రులను ఫోన్‌ద్వారా హల్లో మమ్మీ అంటూ హల్లో డాడీ అంటూ పలకరించడం ఒక కొత్త అలవాటుగా చేసుకున్నారని, అదే విధంగా నూతన పథకాలతో రొటేరియన్లు ప్రజలకు మరింతగా చేరువై వారితో నిత్య సంబంధాలు నెలకొల్పాలని కోరారు.

రొటేరియన్ శివన్నారాయణ మాట్లాడుతూ రోటరీక్లబ్‌లోని ప్రతీ ఒక్క సభ్యుడికి కొన్ని ప్రత్యేక బాధ్యతలను అప్పగించడం ద్వారా క్లబ్ ప్రెసిడెంట్లు వారిలో నిరంతర అనుబంధాన్ని పెంచాలని కోరారు. సభ్యుల మధ్య బాధ్యతాయుతమైన నిరంతర సంబంధాలు కొనసాగుతున్నపుడు మాత్రమే ఆయా క్లబ్‌లు మరింత సమర్థవంతంగా పనిచేయడమే కాకుండా అదనంగా ఎంతోమంది రోటరీలో చేరగలరని తెలిపారు.

నగరంలోని మానసిక వైద్యాలయం వైద్యాధికారిణి డాక్టర్ ప్రజ్వల ప్రత్యేక అతిథిగా హాజరై సభ్యులు ఆరోగ్యకరమైన ఆలోచనలను ఏ విధంగా అభివృద్ధి చేసుకోవచ్చో వివరించారు. మానసికంగా ధృఢంగా ఉండగలగడం పౌరులకు తప్పనిసరి అని, తమను తాము తీర్చిదిద్దుకునేందుకు వారు ఇలాంటి సెమినార్ల ద్వారా లభించే సూచనలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రొటేరియన్లు ఎంతో ధృఢ సంకల్పంతో రోగులకు, బీదలకు, మూగ జీవులకు సేవలు అందిస్తున్నారని, తన, మన, ధన సేవలను అందించే ఏకైక సేవా సంస్థగా తాము రోటరీని గౌరవిస్తామని ఆమె తెలిపారు. మానసికంగా అలజడి సంభవించినప్పుడు ధైర్యంగా సైకాలజిస్టులను గాని, సైక్రియాట్రిస్టులను గాని సంప్రదించి క్షణాలలో ఉపశమనం పొందాలని కోరారు.

పూర్వ డిస్ట్రిక్ట్ గవర్నర్ మరియు ముఖ్య అతిథి కిషోర్ కుమార్ మాట్లాడుతూ రోటరీ ఇంతవరకు

తన ప్రతిష్టను పెంచుకునేందుకు ఎప్పుడూ ప్రయత్నించలేదని, ఉన్న సమాజ సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు తాము చేస్తున్న సేవా కార్యక్రమాలను అందరికీ వివరించడానికే రోటరీ ఇమేజ్ కృషి చేస్తుందని, మంచిపని చేసేటప్పుడు దానిని అభినందించేవారు, ఆదరించేవారు, దానితో కలిసి పనిచేసేవారు కూడా ఆసక్తికరంగా ఉంటారని వారందరిని కూడగట్టుకొని రోటరీ క్లబ్ గ్రేటర్ విశాఖ తమసేవలను విస్తృతం చేస్తుందని అన్నారు. సెమినార్ ఛైర్మన్ నేతాజ మాట్లాడుతూ మంచి సంస్కారం, మంచి సంస్కృతి ప్రజలలో సేవా భావాన్ని ప్రేరేపిస్తాయని, తమతో పాటు మరొకరు కడుపునిండా ఆనందంగా జీవించాలనే సద్భావన ప్రతీ ఒక్కరిలోనూ కలుగజేసేందుకు రోటరీ ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తాందని, తమ క్లబ్ కూడా సహృదయుల సహకారంతో సేవలను విస్తృతపరిచేందుకు ముందడుగు వేసిందని అన్నారు. క్లబ్ అధ్యక్షులు రొటేరియన్ పి.నాగరాజు మాట్లాడుతూ ఇప్పటివరకు తాము జీవిఎంసీ ఆధీనంలో గల ఆవులు, కుక్కలు వంటి మూగజీవులకు ఆహారం అందిస్తున్నామని, వీధి బాలలకు కూడా విద్య, ఆహార వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, తమకు అనుబంధంగా రోటరాక్ట్ క్లబ్‌లను ప్రారంభించి విద్యార్థులలో రోటరీ సేవలపట్ల అవగాహన కల్గిస్తున్నామని అన్నారు. రోటరీ ఇమేజ్ సెమినార్ నిర్వహించే అవకాశం తమ క్లబ్‌కు ఇచ్చినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. రొటేరియన్ శంకర్ సెమినార్ విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. విజయవాడ నుండి ఇచ్చాపురం వరకు విస్తరించి ఉన్న తమ రోటరీ జిల్లా పరిధి నుండి అనేక క్లబ్‌ల సభ్యులు ఈ కార్యక్రమంలో ఎన్నో శ్రమలకు ఓర్చి పాల్గొన్నారని, ముఖ్యంగా రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ సుబ్బారావు తమ బృందంతో విజయవాడ నుండి వచ్చి తమకు విలువైన సలహాలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

పరవాడ సినిమా హాల్ జంక్షన్లో పేరుకుపోయిన చెత్త

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ సినిమా హాల్ జంక్షన్ ఆంజనేయ స్వామి గుడి ఎదురుగా ఉన్న గెడ్డ వాగులో పేరుకుపోయిన చెత్త వల్ల ప్రజలు అనారోగ్య పాలవుతారని స్థానికులు వాపోతున్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల వల్ల వచ్చే జ్వరాలతో ప్రజల అల్లాడుపోతుంటే ఇక్కడ మాత్రం డంపింగ్ యార్డ్ లా తయారయిందని స్థానికులు విమర్శిస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఎన్నిసార్లు శుభ్రపరిచిన ఫలితం లేకపోతుందని శాశ్వత పరిష్కారం చూపించాలని , ఇక్కడ చెత్త వేసే వాళ్ళకి పంచాయితీ వారు జరిమాన విధించాలని జంక్షన్ వాస్తవ్యులు కోరుతున్నారు.

పూర్ణ మార్కెట్ దుర్గా అమ్మవారి గుడి దగ్గర రామారావు, కన్న, మధు, అది మరియు అందరి సమక్షంలో గొప్ప అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. **విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)**

హోదా కాదు...బాధ్యతగా భావిస్తున్నాం

విజయనగరం: పదవిని హోదాగా కాకుండా ఒక బాధ్యతగా భావిస్తున్నామని జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ముఖ్యమంత్రి తనకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ, నిరంతరం ప్రజలకు సేవలందిస్తున్నామని చెప్పారు. జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా రెండేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా, సోమవారం జెడ్పి సమావేశ మందిరంలో సిఇఓ కె.రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది అభినందనలు తెలిపారు. అనంతరం ఛైర్మన్ శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు. మంత్రి బొత్స సత్యనారాయణ, ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, రెండు జిల్లాల కలెక్టర్లు, ఎంపి, ఎంఎల్‌సెలు, ఎంఎల్‌టిఎల సంపూర్ణ సహకారంతో, అందరినీ సమన్వయ పరుచుకుంటూ, పారదర్శక పాలనను అందిస్తున్నామని చెప్పారు. కార్యకర్తలకు, సామాన్య ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, వారితో మమేకం అవుతున్నామని అన్నారు. జెడ్పిలో ప్రతిపక్ష పార్టీలకు ప్రాతినిధ్యం లేనప్పటికీ, తమ పార్టీ సభ్యులే నిరంతరం ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న విషయం తనకు అత్యంత సంతృప్తిని ఇచ్చిందని పేర్కొన్నారు.

జిల్లా పరిషత్ నుంచి సుమారు రూ.51.74 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించినట్లు ఛైర్మన్ తెలిపారు. త్రాగునీరు, రహదారుల నిర్మాణానికి అత్యధికంగా నిధులను వెచ్చించినట్లు తెలిపారు. క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు జెడ్పి ద్వారా కృషి చేశామన్నారు. ఉపాధిహామీ పథకం నిధులను సక్రమంగా, సకాలంలో వినియోగించుకొని, ప్రాధాన్యత, ప్రాధాన్యేతర పనులను త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేసినట్లు తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులను సకాలంలో వినియోగించుకునేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రాధాన్యతలు, ఆదేశాలకు అనుగుణంగా శతశాతం నిధులను వెచ్చించినట్లు వివరించారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ప్రతీఒక్కరికీ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలను అందిస్తున్నట్లు తెలిపారు. జలజీవన్ మిషన్ ద్వారా సుమారు రూ.వెయ్యి కోట్లతో ఉమ్మడి జిల్లాలో దశలవారీగా ఇంటింటికీ త్రాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది, దీనిలో భాగంగా ఇప్పటివరకు సుమారు రూ.వంట కోట్లు వరకు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. అక్టోబరు నాటికి సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఇప్పటివరకు 46 మందికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలను కల్పించామన్నారు. జెడ్పి అధికారులు, సిబ్బంది సహకారం మరువలేనిదని, వారి సేవలను గుర్తించి 57 మందికి పదోన్నతులను అందించినట్లు తెలిపారు. అందరి సహకారంతో ఆదర్శవంతమైన జిల్లాపరిషత్ గా నిలబెట్టేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు ఛైర్మన్ శ్రీనివాసరావు తెలిపారు. విలేకర్ల సమావేశంలో పలువురు జెడ్పిటిసి సభ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

National Seminar
Recent Trends on Applications of Radio Isotopes
&
Radiation Technologies
ARIRT – 2023
Andhra University, Visakhapatnam,
September 28-29, 2023
Organized by
Department of Nuclear Physics, Andhra University, Visakhapatnam
&
National Association for Application of Radioisotopes

ఘనంగా పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బిజెపి ఘన నివాళులు

పాడేరు, (విశాఖ సమాచారమ్): ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు సేవా పక్షోత్సవాలు సందర్భంగా పాడేరు బీజేపీ కార్యాలయంలో సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు అసెంబ్లీ బీజేపీ ఆధ్వర్యంలో అంత్యోదయ ప్రవచిత మహర్షి..అఖండ భారత స్వాప్నిక ఋషి.. ఏకాత్మత మానవతావాద సిద్ధాంతకర్త..రాజకీయ విలువల్లో శిఖరాగ్రం..జాతీయవాద భావజాల అంతరాత్మ.. పండిట్ దీన దయల్ ఉపాధ్యాయ జయంతి నాడు వారికి ఘన నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మాట్లాడుతూ దేశంలో అట్టడుగు పేదలకు ప్రభుత్వ పథకాలు అందించడమే బీజేపీ కేంద్ర ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కుడా కృష్ణా రావు అన్నారు. గిరిజన ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు కావడం శుభపరిణామం అని అన్నారు,రాబోయే ఎన్నికల్లో బీజేపీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు పెనుమాక రవికుమార్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లా రామకృష్ణ ,యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మినుముల గోపాల పాత్రుడు ,విస్తారక్ పవన్, బీజేపీ ట్రెజరర్ ఆనంద్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి , నాని బీజేపీ కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676